నల్లగొండ ప్రభాత వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 30, మార్చి 2026 16 పేజీలు





# స్త్రీనిధిలో గోల్‌మాల్

- తుంగతుర్తి, గానుగుబండలో రూ.30 లక్షల దుర్వినియోగం
- ఆడిట్‌తో బయటపడుతున్న అక్రమాలు
- నూతనకల్‌లో లక్షల రూపాయలు పక్కదారి
- స్టేట్ టీం ఆడిట్ తో వెలుగులోకి మరిన్ని అక్రమాలు
- మహిళా సంఘం సభ్యుల్లో పెరుగుతున్న గందరగోళం

2లో



సూర్యాపేట బ్యూరో, ప్రభాత వార్త : సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా స్త్రీనిధి రుణాలపై రాష్ట్ర స్థాయి బృందం ఆకస్మికంగా నిర్వహించిన ఆడిట్‌లో భారీ అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. సుమారు 20 వివోలను ఎంపిక చేసి తనిఖీలు చేపట్టగా కోట్ల రూపాయలు పక్కదారి పట్టినట్టు ప్రాథమికంగా గుర్తించారు. పేద మహిళల ఆర్థిక బలోపేతానికి కేటాయించిన నిధులను వ్యవస్థలోని లోపాలను ఆసరాగా చేసుకున్న మధ్యవర్తులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని మండలాల్లో కోట్ల రూపాయలు అవకతవకలు జరిగినట్లు ఆడిట్ బృందం గుర్తించినట్టు తెలుస్తోంది. గానుగుబండ ఘటనతో ఈ వ్యవహారం జిల్లాలో వెలుగులోకి వచ్చింది. జిల్లా వ్యాప్తంగా అక్రమాలపై సమగ్ర విచారణకు అధికారులు సిద్ధమవుతున్నారు.

## ప్రగతి మాట దేవుడెరుగు... పంచాయతీకే దిక్కులేదు




- కొత్తగూడెం పాలన చెట్ల నీడలో!
- ఎనిమిదేళ్లుగా సొంత గూడు కోసం ఎదురుచూపు
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం!
- శిథిల భవనం.. చిల్లుల పైకప్పు

మోతెప్రభాత వార్త : ఆధునిక కాలంలోనూ అట్టడుగున మౌలిక వసతులు.. డిజిటల్ యుగంలోనూ చెట్ల కింద సాగుతున్న రికార్డుల నిర్వహణ. ఇది ఏదో మారుమూల అటవీ గ్రామం అనుకుంటే పొరపాటే. సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారికి కేవలం కిలోమీటరు దూరంలో ఉన్న మోతె మండలంలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీ దుస్థితి ఇది. పంచాయతీ హోదా దక్కి ఎనిమిదేళ్లు గడుస్తున్నా, నేటికీ సొంత గూడు లేక పాలన గాలిలో దీపంలా మారింది.

2లో

## ప్రమాదవశాత్తు ఎస్ఎల్బీసీ కాలువలో పడి బాలుడు మృతి

2లో

# చేనేత ఎన్నికలకు కసరత్తు



ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత మొదటిసారిగా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. 2013 సంవత్సరం ఫిబ్రవరి మాసంలో చివరిసారిగా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరిగాయి. తిరిగి 2026లో అంటే 13 సంవత్సరాల తర్వాత చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు గాను ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రభుత్వము షెడ్యూల్ ప్రకటించింది.

- ఏప్రిల్ 4 నుండి ఓటర్ల జాబితా తయారు చేయాలని షెడ్యూల్ విడుదల
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- 13 సంవత్సరాల తర్వాత ఎన్నికలు
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 81 చేనేత సహకార సంఘాలు
- ఏప్రిల్ 13 బకాయిల చెల్లింపుకు గడువు

2లో

ఈ మేరకు జోళి శాఖ కమిషనర్ ఈనెల 24న ఉత్తర్వులు జారీ చేశారు. సంఘాల పాలకవర్గం పదవీ కాలాన్ని పొడిగిస్తూ వచ్చారే తప్ప ఎన్నికలు మాత్రం నిర్వహించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగానే ముందుగా ఓటర్ల జాబితా రూపకల్పనకు షెడ్యూల్ ప్రకటించింది. ఏప్రిల్ 4 నుంచి మే 15 వరకు ఓటర్ల జాబితా తయారు చేయాలని షెడ్యూల్ ప్రకటించారు. దీంతో అధికారులు ఓటర్ల జాబితా తయారు చేసే విషయమై కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ఎన్నికలు నిర్వహించనున్నారు.

# స్త్రీనిధిలో గోల్‌మాల్..

**సూర్యాపేట బ్యూరో, ప్రభాత వార్త :** సూర్యాపేట జిల్లా లోని, సూర్యాపేట, హుజూర్ నగర్, తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో స్త్రీనిధి రుణాలలో అక్రమాల వ్యవహారం తీవ్ర దుమారం లేపుతోంది. మహిళా సంఘాల ఆర్థిక బలోపేతం కోసం ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సున్నా వడ్డీతో అందిస్తున్న రుణాలు తిరిగి ఖాతాల్లో సక్రమంగా జమ కావడం లేదన్న విషయం ఆడిట్‌లో వెలుగులో వచ్చింది. జిల్లా లోని పలు గ్రామాల్లో రాష్ట్ర స్థాయి స్త్రీనిధి బృందం ఎంపిక చేసిన టాప్ 5 మండలాల్లో నూతనకల్ పేరు ఉండటంతో జిల్లాలో పలు గ్రామాల్లో పరిస్థితులు తనిఖీల వైపుగా దారితీస్తున్నాయి. ఇదే సమయంలో గానుగుబండ లో విఓఏ సుమారు రూ.30 లక్షల నిధులను సొంత అవసరాలకు వినియోగించుకున్నారని సమభావన సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని బాధిత మహిళలు బహిరంగంగా వెల్లడించడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో మొత్తం 36 సమభావన సంఘాలు ఉండగా, వీటిలో 22 సంఘాలకు 2023లో సుమారు రూ.80 లక్షల రుణాలు మంజూరు అయ్యాయి.

### ఖాతాలో జమ కాని చెల్లింపులు :

ఈ రుణాల మంజూరు ప్రక్రియలో విఓఏ కీలక పాత్ర పోషించినట్లు మహిళలు పేర్కొంటున్నారు. స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ సహకారంతో రుణాలు పొందిన సభ్యులు ప్రతి నెలా వాయిదాలను విఓఏ ద్వారా నగదుగా చెల్లిస్తూ వచ్చారు. అయితే ఈ చెల్లింపులు బ్యాంకు ఖాతాల్లో పూర్తి స్థాయిలో జమ కాలేదన్న విషయం ఇటీవల బయటపడింది. సభ్యులు నేరుగా బ్యాంకును సంప్రదించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తాము క్రమంగా చెల్లించిన మొత్తాలు ఖాతాల్లో కనిపించకపోవడంతో మహిళలు తీవ్ర ఆందోళనకు గురావుతున్నారు. ఒక సంఘానికి చెందిన సభ్యులు రూ.4 లక్షల రుణాన్ని పూర్తిగా చెల్లించినప్పటికీ, బ్యాంకు ఖాతాలో కేవలం రూ.1.50 లక్షలు మాత్రమే జమ అయినట్లు అధికారులు వెల్లడించారని సంఘం సభ్యులు చెబుతున్నారు. మిగిలిన రూ.2.50 లక్షలను విఓఏ సొంత అవసరాలకు వాడుకున్నాడని ఆరోపిస్తున్నారు. ఇదే పరిస్థితి గ్రామంలోని మిగతా సంఘాల్లో కూడా ఉందని మహిళలు చెప్తున్నారు. మొత్తంగా 22 సంఘాల సభ్యుల నుంచి కోట్ల రూపాయలు పైగా నిధులు దారి మళ్లించబడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### ఆడిట్ తో అక్రమాలు వెలుగు లోకి :

గానుగుబండ ఘటనతో పాటు జిల్లా వ్యాప్తంగా స్త్రీనిధి రుణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర స్థాయి ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఆడిట్ నిర్వహిస్తున్నారు. జిల్లాలో మొత్తం 20 వివోఏలను ఎంపిక చేసి రుణాల వినియోగం, చెల్లింపులపై సమగ్ర పరిశీలన చేపట్టారు. ఈ ఆడిట్‌లో భాగంగా పాలకవీడు మండలంలోని రావిపహాడ్ లో రూ.50 లక్షలు, మహంకాళిగూడెం రూ.28 లక్షలు, సజ్జాపురం లో రూ.17 లక్షలు పక్కదారి పట్టినట్లు ఆడిట్ లో బయటపడింది. ఈ మండలంలో కూడా కోటి రూపాయలకు పైగా దారి మళ్లించబడినట్లు అధికారులు గుర్తించారు. ఈ రుణాలను మధ్యవర్తులు, సంఘ బంధాలు దుర్వినియోగం చేశారా అన్న కోణంలో విచారణ కొనసాగుతోంది. పత్రాల పరిశీలనతో పాటు లబ్ధిదారుల నుంచి వాంగ్మూలాలు సేకరిస్తున్నారు. ఈ ప్రక్రియలో మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. పర్యవేక్షణ లోపాల వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

### నూతనకల్ మండలంలోనూ భారీగా దుర్వినియోగం :

ఇదిలా ఉండగా నూతనకల్ మండలంలో కూడా స్త్రీనిధి రుణాల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. పెద్దనెమిల గ్రామంలో సుమారు రూ.17 లక్షల వరకు అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే లింగంపల్లి, టిక్య తండా ప్రాంతాల్లో కలిపి రూ.50 లక్షలకు పైగా నిధులు దుర్వినియోగం అయ్యాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నూతనకల్ మండల పరిధిలోని ఆరు వివో సెంటర్లలో రాష్ట్ర స్త్రీనిధి బృందం ఆడిట్ నిర్వహిస్తోంది. లింగంపల్లి మొదటి సంఘంలోనే సుమారు రూ.15 లక్షలకు పైగా అక్రమాలు జరిగినట్లు గుర్తించినట్లు సమాచారం. పెద్దనెమిల గ్రామంలో సంఘ సభ్యులు చెల్లించిన డబ్బులు బ్యాంకులకు పూర్తిగా చేరలేదని అధికారులు గుర్తించారు. ఈ పరిణామాలతో మహిళా సంఘాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రభుత్వం అందిస్తున్న పథకం సక్రమంగా అమలు కాకపోవడం వల్ల తాము నష్టపోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయం పై జిల్లా ఇంచార్జ్ పిడిని చరవాణి ద్వారా వివరణ కోరగా అందుబాటులోకి రాలేదు.



# ప్రగతి మాట దేవుడెరుగు...

## పంచాయతీకే దిక్కులేదు

## కొత్తగూడెం పాలన చెట్లఖి నీడలో!

## ఎనిమిదేళ్లుగా సొంత గూడు కోసం ఎదురుచూపు

## అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం!

## శిథిల భవనం.. చిల్లుల పైకప్పు

**మోతె మార్చి 29 ప్రభాత వార్త :** ఆధునిక కాలంలోనూ అట్టడుగున మోలిక వసతులు.. డిజిటల్ యుగంలోనూ చెట్ల కింద సాగుతున్న రికార్డుల నిర్వహణ. ఇది ఏదో మారుమూల అటవీ గ్రామం అనుకుంటే పొరపాటే. సూర్యాపేట–ఖమ్మం జాతీయ రహదారికి కేవలం కిలోమీటరు దూరంలో ఉన్న మోతె మండలంలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీ దుస్థితి ఇది. పంచాయతీ హోదా దక్కి ఎనిమిదేళ్లు గడుస్తున్నా, నేటికీ సొంత గూడు లేక పాలన ఖిగాలిఖిలో దీపంలా మారింది.

### హోదా ఉంది.. నీడ లేదు!

గత ప్రభుత్వం ఎనిమిదేళ్ల క్రితం కొత్తగూడెం కు గ్రామ పంచాయతీ హోదా కల్పించింది. 2019లో తొలిసారిగా ఎన్నికలు జరిగి పాలకవర్గం కొలువుదీరింది. సుమారు 700 మందికి పైగా జనాభా ఉన్న ఈ గ్రామంలో అభివృద్ధి పనులు సాగుతున్నాయని చెబుతున్నా, కనీసం పంచాయతీ కార్యాలయానికి ఒక భవనం నిర్మించుకోలేకపోవడం గమనార్హం. గత ఐదేళ్లుగా ఇక్కడ పాలన అంతా ఆరుబయటే సాగుతోంది.

### శిథిల పాఠశాల నుంచి వేప చెట్టు నీడకు..

తొలినాళ్లలో గ్రామంలోని పాత పాఠశాల భవనంలో పంచాయతీ కార్యకలాపాలు ప్రారంభించారు. అయితే, కాలక్రమేణా ఆ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. పైకప్పు రేకులు చిల్లులు పడి, ప్రమాదకర స్థితిలో ఉంది. దీంతో ప్రాణభయంతో పాలకవర్గం ఆ భవనాన్ని వదిలేసి, అదే ప్రాంగణంలోని వేప చెట్ల కింద కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అధికారిక సమావేశాలు, గ్రామసభలు, ప్రజా సమస్యల స్వీకరణ.. ఇలా అన్నీ ఇప్పుడు చెట్ల నీడలోనే జరుగుతున్నాయి.

### కనీస సౌకర్యాలూ కరువే..

పంచాయతీ కార్యాలయానికి కనీసం కూర్చోవడానికి కుర్చీలు లేవు, రికార్డులు భద్రపరచడానికి బీరువా కూడా లేదు. వర్షాకాలం వస్తే కీలకమైన పత్రాలు తడిసిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తమ గోడు చెప్పుకోవడానికి వచ్చే వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. "పంచాయతీకి వచ్చామా లేక ఏదైనా రచ్చబండ దగ్గరికి వచ్చామా?" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజల డిమాండ్..

ఇప్పటికైనా ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం స్పందించి యుద్ధ ప్రాతిపదికన నిధులు విడుదల చేసి, కొత్తగూడెంకు శాశ్వత పంచాయతీ భవనాన్ని నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### ప్రతిపాదనలకే పరిమితమా?

ఈ విషయమై పంచాయతీ రాజ్ విభాగం ఏఈ రంగారావు ను వివరణ కోరగా, కొత్తగూడెం పంచాయతీ భవన నిర్మాణానికి సంబంధించిన నివేదికలను ఇప్పటికే ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. నిధులు మంజూరై, అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని చెబుతున్నా, ఏళ్ల తరబడి జాప్యం జరగడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రమాదవశాత్తు

# ఎస్ఎల్బీసీ కాలువలో పడి బాలుడు మృతి

**నల్గొండ రూరల్ మార్చి 29, ప్రభాత వార్త:** నల్గొండ పట్టణంలోని విద్యుత్ నగర్ కాలనీకి చెందిన ఏడవ తరగతి విద్యార్థి పర్వతం కిరణ్ సాయి (12) ఆదివారం ఉదయం ప్రమాదవశాత్తు ఎస్ ఎల్ బి సి కాలువలో పడి మృతి చెందారు. పట్టణంలోని తన స్నేహితుడు త్రివిక్రమ్ తో కలిసి ఆడుకోవడానికి ఆర్జాలబావి గ్రామ శివారులో గల ఎస్ఎల్బిసి కాలువ వద్దకు వెళ్ళి ఆడుకుంటూ ప్రమాదవ శాత్తు కాలు జారి కాలువలో పడి నీటిలో మునిగి చనిపోయారు. మృతుని తండ్రి వేణుగోపాల చారి పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని నల్గొండ రూరల్ ఎస్సై దొంగరి సైదా బాబు తెలియచేసినారు.



# చేనేత ఎన్నికలకు కసరత్తు

## ఏప్రిల్ 4 నుండి ఓటర్ల జాబితా తయారు చేయాలని షెడ్యూల్ విడుదల

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

## 13 సంవత్సరాల తర్వాత ఎన్నికలు

## ఉమ్మడి నల్గొండ జిల్లాలో 81 చేనేత సహకార సంఘాలు

## ఏప్రిల్ 13 బకాయిల చెల్లింపుకు గడువు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత మొదటిసారిగా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. 2013 సంవత్సరం ఫిబ్రవరి మాసంలో చివరిసారిగా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరిగాయి. తిరిగి 2026 లో అంటే 13 సంవత్సరాల తర్వాత చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు గాను ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రభుత్వము షెడ్యూల్ ప్రకటించింది. ఈ మేరకు జోళి శాఖ కమిషనర్ ఈనెల 24న ఉత్తర్వులు జారీ చేశారు. సంఘాల పాలకవర్గం పదవీ కాలాన్ని పొడిగిస్తూ వచ్చారే తప్ప ఎన్నికలు మాత్రం నిర్వహించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగానే ముందుగా ఓటర్ల జాబితా రూపకల్పనకు షెడ్యూల్ ప్రకటించింది. ఏప్రిల్ 4 నుంచి మే 15 వరకు ఓటర్ల జాబితా తయారు చేయాలని షెడ్యూల్ ప్రకటించారు. దీంతో అధికారులు ఓటర్ల జాబితా తయారు చేసే విషయమై కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ఎన్నికలు నిర్వహించనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 81 చేనేత సహకార సంఘాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో మూడు సంఘాలు, నల్లగొండ జిల్లాలో 30 సంఘాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 48 చేనేత సహకార సంఘాలు ఉన్నాయి. ఎక్కువగా యాదాద్రి భువనగిరి జిల్లాలో సంఘాలతో పాటు సభ్యులు ఉన్నారు. 81 సంఘాలలో 25,800 మంది సభ్యులు ఉన్నారు. సంఘాల్లో ఎలాంటి అప్పులు లేకుండా ఉన్న సభ్యులు మాత్రమే పోటీ చేసేందుకు, ఓటు హక్కు వేసే అర్హత ఉంటుంది. చివరిసారి గా 2013 ఫిబ్రవరిలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా 2018లో పదవి కాలం ముగిసింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వము ఏర్పడినప్పటికీ ఎన్నికలు మాత్రం నిర్వహించకుండా పాలకవర్గం పదవీ కాలాన్ని పొడిగించారు. 2018 నుంచి 16 సార్లు పదవీ కాలాన్ని పొడిగించారు. చివరగా మార్చి 9 నుంచి మే 10 వరకు పదవీ కాలాన్ని పొడిగించారు. సంబంధిత శాఖ ఉన్నత అధికారులు ఎన్నికలలో భాగంగా ఓటర్ల జాబితా తయారీకి సంబంధించి షెడ్యూల్ ఈనెల 24 న ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో అధికారులు ఓటర్ల జాబితా రూపొందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు సిద్ధమవుతున్నారు. అప్పులు తీసుకొని చెల్లించని డిఫాల్టర్లు, మృతి చెందిన వారి పేర్లు ఓటర్ల జాబితాల నుండి తొలగించనున్నారు. సంఘాల్లో ఓటు హక్కు కలిగి ఉండాలంటే బకాయిలు ఉన్న సభ్యులు ఏప్రిల్ 13 లోపు చెల్లించాలని అధికారులు గడువు విధించారు. గడువులోపు బకాయిలు చెల్లించకపోతే సభ్యత్వము పొందడానికి అవకాశం ఉండదు. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సంబంధిత శాఖ అధికారులు ఏప్రిల్ 15 నుంచి 17 వరకు సహకార సంఘాలలో ఓటర్ల జాబితాలను తయారుచేస్తారు. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు సహకార సంఘాలలో నోటీసు బోర్డులపై ఓటర్ల జాబితాలను ప్రదర్శిస్తారు. ఏప్రిల్ 27 నుంచి 29 వరకు ప్రకటించిన ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఏప్రిల్ 30 నుంచి మే 1 వరకు చేనేత సహకార సంఘాల వారీగా జాబితాలను జిల్లా రిజిస్ట్రార్కు అందజేయనున్నారు. మే 2 నుంచి 5 వరకు జిల్లా ఏడి కార్యాలయంలో ఓటర్ల జాబితాలను పరిశీలిస్తారు. మే 6 నుంచి 8 వరకు సంఘ నోటీస్ బోర్డుపై సవరించిన ఓటర్ల జాబితా ప్రదర్శన ఆ తర్వాత జిల్లా రిజిస్ట్రార్ చే అభ్యంతరాలను స్వీకరిస్తారు. మే 11 నుంచి 12 వరకు సవరించి ధ్రువీకరించి ఓటర్ల జాబితాలను ఏడి కార్యాలయంలో అందజేస్తారు. మే 13 నుంచి 15 వరకు రాష్ట్ర కోఆపరేటివ్ ఎన్నికల సంఘానికి ఓటర్ల జాబితాలను అందజేయనున్నారు. ఆ తర్వాత ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ప్రకటించే అవకాశం ఉంది. ఓటర్ల జాబితా రూపకల్పనకు షెడ్యూల్ ప్రకటించడంతో ఆయా సంఘాల పరిధిలో ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. మే 15 తర్వాత ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముందుగా ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తి చేస్తే ఇక నోటిఫికేషన్ ప్రకటించి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వము కసరత్తు చేస్తుంది.



# వైకుంఠధామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

ప్రతి మనిషికి చివరి మజిలీ వైకుంఠధామమే సర్పంచ్





**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చ్ 29** వైకుంఠధామం.. ఒక గ్రామానికి కేవలం శ్మశానం మాత్రమే కాదు, సంస్క ృతి, సంస్కారం, మరియు మనుషుల చివరి ప్రయాణానికి గౌరవం ఇచ్చే పవిత్ర స్థలం, అక్కడి వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉండేలా చూడడం మనందరి బాధ్యత అని నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ అన్నారు. ఆదివారం గ్రామంలోని వైకుంఠధామం మరియు దానికి వెళ్లే మార్గాన్ని పరిశీలించిన ఆయన అక్కడి పరిస్థితులను గమనించి వెంటనే స్పందించారు. కొన్నిచోట్ల కల్వర్టులు దెబ్బతిన్నాయి, మార్గం సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతుందని స్థానికులు తెలియజేశారు. ఈ నేపథ్యంలో, అవసరమైన మరమ్మ తులు, కల్వర్టులు సీసీ రోడ్డులు నిర్మాణం పనులను తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. వైకుంఠ ధామం పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి మనిషికి చివరి మజిలీ అయినటు వంటి అంతిమయాత్ర అనంతరం దహన సంస్కారాలు జరిగే స్థలం పూల మొక్కలతో ప్రశాంతమైన వాతావరటం మనందరి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. గ్రామ ప్రజలు, పుర ప్రముఖులు, మేధావులు వ్యాపారస్తులు అందరు దాతలుగా ముందుకు రావాలని ఆయన కోరారు. గుడికి బడికి దాతగా నిలవడం ఎంత పుణ్యమో అంతకన్నా మహా పుణ్యం స్మశాన వాటిక అభివృద్ధికి దాతగా నిలవడం ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి మన గ్రామంలోని స్మశాన వాటిక వైకుంఠధామం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన ప్రత్యేకంగా కోరారు. గ్రామాభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు మాత్రమే కాదు మన జీవితానికి చివరి ఘట్టమైన వైకుంఠధామం కూడా సముచిత గౌరవంతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వార్డ సభ్యులు అమనగంటి ఐలయ్య , మేడబోయిన శ్రీనివాస్ ,వడ్డెగోని రామలింగం, దోసపాటి ప్రసాద్, దేవరశెట్టి నారాయణ, బొశెట్టి శ్రీనివాస్ , పసునూరి శేఖర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల స్పోర్ట్స్ మీట్-2026లో ఉత్సాహంగా క్రికెట్ మ్యాచ్

**నకిరేకల్, మార్చి 29, ప్రభాతవార్త :**





తెలంగాణ శాసనసభ్యుల స్పోర్ట్స్ మీట్-2026 కార్యక్రమం సందర్భంగా ఆదివారం ఎల్బీ స్టేడియంలో జరిగిన క్రికెట్ మ్యాచ్ క్రీడాభిమానులను ఆకట్టుకుంది. రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటారు. ఈ మ్యాచ్లో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చురుకుగా పాల్గొని బ్యాట్తో మెరుగైన ప్రదర్శన కన బరిచారు. సహచర ఎమ్మెల్యేలతో కలిసి మైదానంలో ఉత్సాహంగా ఆడుతూ అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు రోజువారీ వ్యస్తతల మధ్య ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమని, క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఇలాంటి స్పోర్ట్స్ మీట్లు పరస్పర సౌహార్దాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొని మ్యాచ్ను విజయవంతం చేశారు. క్రీడల ద్వారా ప్రజలతో మరింత అనుబంధాన్ని పెంచుకోవాలని నాయకులు అభిప్రాయపడ్డారు.

# తాటికోల్ గ్రామంలో "అమ్మ"కు అక్షరమాల పరీక్ష నిర్వహణ.

**దేవరకొండ, మార్చి 29,ప్రభాత వార్త :**



సంఘాల సభ్యులకు ఆర్థిక అభివృద్ధి సాధించడంతో పాటు అక్షరాస్యులుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటు వంటి అమ్మకు అక్షరమాల కార్యక్రమం. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం చదువురాని మహిళలను గుర్తించి కొన్ని నెలల పాటు శిక్షణ అందించి అక్షరాస్యులుగా మార్చడం. అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్నటువంటి మహిళలకు ఆదివారం తాటికోల్ గ్రామంలో ఎన్ ఐ ఓ ఎస్ పరీక్షను ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క పరీక్ష వీటిలు, సీసీ, వివోఏ చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# సమాచార హక్కుపై గ్రామాల్లో అవగాహన

**- నక్కలపల్లిలో సదస్సు నిర్వహణ**

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 29**

సమాచార హక్కు ప్రజా వేగుల న్యాయ సేవ సమితి ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నక్కలపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కోశాధికారి అద్దంకి శ్రీశైల చారి హాజరై సభ్యులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఫాం 6.1 సంబంధిత రుసుములు, విధానాలు గురించి వివరంగా తెలియజేశారు. అలాగే సభ్యత్వాల ప్రాముఖ్యతను వివరిస్తూ ఎక్కువ మంది పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షాపల్లి (సబ్బిడిగూడెం) అధ్యక్షులు రామచంద్రం, నక్కలపల్లి అధ్యక్షులు చిలుకూరి రవీందర్తో పాటు బండారు శంకర్, బండారు మల్లికార్జున్, పొన్నెబోయిన గణేష్, బండారు అనిల్ కుమార్, అక్కెనపల్లి నర్సయ్య, గుడిసె యాదయ్య, పొన్నెబోయిన ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే మహిళలలో ఏడమ సుగుణమ్మ, ఏ బాలంవారి తదితరులు, ఎన్ వెంకన్న, ఎస్.కె ఇమ్రాన్, ఏ శంకర్, జి ముకుందం, ఎస్ తుల్జాం, బి లింగయ్య, బి సత్యనారాయణ, పి రామకృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించడానికి వచ్చిన సభ్యులను ఉత్సాహపరిచారు. ఈ అవగాహన సదస్సు ద్వారా గ్రామస్థుల్లో సమాచార హక్కు చట్టంపై మంచి చైతన్యం ఏర్పడింది.



# నేరాలు-దారుణాలు

## కరెంట్ షాక్కు గురై వృద్ధురాలు మృతి

**చివ్వెంల, మార్చి 29, ప్రభాతవార్త:**



కరెంట్ షాక్కు గురై వృద్ధురాలు మృతి, సంఘటన చివ్వెంల మండలం, పరిధిలోని గుంజలూరు ,గ్రామం లో చోటుచేసుకుంది. పోలీసులు , గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సుంకరి అంజమ్మ , ఆదివారం ఉదయం తన ఇంట్లో పని చేసుకుంటున్న క్రమంలో ఇంటికి అమర్చిన ఐరన్ గ్రిల్స్ డోర్కు విద్యుత్ లీకేజీ కారణంగా కరెంట్ ప్రవహించడం వల్ల, ఐరన్ గ్రిల్ గల డోర్ను తెరవడానికి ప్రయత్నించే సమయంలో ఆమెకు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సుంకరి అంజమ్మ. భర్త రామయ్య లేట్ ,వయస్సు: 75 సంవత్సరాలు . ఆమె మనవడు సుంకరి నరేష్ వర్మ , ఇచ్చిన ఫిర్యాదు మేరకు, చివ్వెంల ఎస్సై వి. మహేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, తెలిపారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

**గుండాల ,మార్చి 29 ప్రభాతవార్త :**

మండలంలోని మాసాన్పల్లి గ్రామంలో విషాదం) చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పాలడుగు సోమనర్సయ్య (46) వడదెబ్బకు గురై శనివారం రాత్రి మృతి చెందాడు. రోజువారీ పనులు ముగించుకుని ఇంటికి చేరుకున్న అనంతరం అకస్మాత్తుగా అస్వస్థతకు గురై కుప్పకూలిపోయిన ఆయనను కుటుంబ సభ్యులు గమనించేలోపే ప్రాణాలు కోల్పోయాడు. సోమనర్సయ్య మృతి గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. అందరితో కలివిడిగా ఉండే స్వభావం, సహాయక మనసుతో గ్రామస్థుల మధ్య మంచి పేరు సంపాదించుకున్నారు. బహుజన యుద్ధ నౌక డా. ఏపూరి సోమన్న అంత్యక్రియల్లో పాల్గొని పాటలు పాడటం ద్వారా కూడా గుర్తింపు పొందిన విషయం గ్రామస్థులు గుర్తు చేసుకుంటున్నారు. మృతుడికి భార్య సోమలక్ష్మి, కూతురు శ్రీహర్ష ఉన్నారు. కుమారుడు లేకపోవడంతో కూతురు శ్రీహర్షే తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించడం హృదయ విదారకంగా మారింది. ఈ ఘటనను చూసిన గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. వడదెబ్బల నుంచి ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం మిర్యాలగూడ వన్ టౌన్ పరిధిలో జరిగింది. సీఐ నాగభూషణ రావు తెలిపిన వివరాల ప్రకారం… సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రానికి చెందిన కందాల హరికృష్ణ(45) మిర్యాలగూడ పట్టణంలో నివాసం ఉంటూ… పాలకీడు లోని ఆలయంలో పూజారిగా పని చేస్తున్నారు. ప్రతిరోజూ మిర్యాలగూడ నుంచి వెళ్లి ఆలయంలో పూజా కార్య క్రమాలు ముగించుకొని తిరిగి వస్తుండగా ఆదివారం రామ్ నగర్ బంధం వద్ద లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన హరి రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## వైభవంగా సీతారామచంద్ర స్వామి రథోత్సవం

**నల్లగొండ, మార్చి 29, ప్రభాతవార్త :** నల్లగొండ పట్టణంలోని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా ఆదివారం రాత్రి రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ దేవాలయంలో సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. రథోత్సవం దేవాలయం నుంచి రామగిరి మీదుగా పట్టణంలోని పలు పురవీధులకుండా కొనసాగింది. ఆదివారం రథోత్సవాన్ని తిలకించడానికి పట్టణ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక వార్డు కార్పొరేటర్ యామ కవితా దయాకర్, గుమ్ముల జానకి మోహన్ రెడ్డి, అబ్బు గోని కవిత రమేష్ గౌడ్ ,రేగట్ట లింగస్వామి అందాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అనంతగిరి మార్చి 29 ప్రభాత వార్త:**

ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లింగ ఫౌండేషన్ చైర్మన్ లింగ రాఘువరెడ్డి ఓ ప్రకటన ద్వారా కోరారు. లయన్స్ కంటి ఆసుపత్రి సూర్యాపేట సహకారంతో, లింగా కోటమ్మ రాఘువరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు మండల పరిధిలోని మొగలాయికోట గ్రామంలో గల గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక సర్పంచ్ లింగా రామతారక సత్యనారాయణ రెడ్డి, పాలకవర్గం పర్యవేక్షణలో జరుగుతున్న మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు కళ్లను పరీక్షించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్ అవసరం ఉన్నవారికి బస్సు సౌకర్యంతో సూర్యాపేటలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ చేస్తారన్నారు. కంటి వైద్య పరీక్షల కోసం ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, జిరాక్స్, పత్రాలు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని కోరారు.



## ధాన్యం కేటాయింపులో షరతులు

**నడిగూడెం, మార్చి 29, ప్రభాతవార్త**

:యాసంగి సీజన్ ధాన్యం మిల్లర్లకు కేటాయించేందుకు ప్రభుత్వము కొన్ని షరతులను విధించింది. బకాయిలు ఎక్కువగా ఉన్న మిల్లులకు ధాన్యం కేటాయించే పరిస్థితి కనిపించడం లేదు. కొందరు మిల్లర్లు సిఎంఆర్ బియ్యం సక్రమంగా ఇవ్వకుండా పెండింగ్ పెట్టడంతో పౌరసరఫరాల శాఖ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. యాసంగి ధాన్యం వచ్చే సమయం ఆసన్నం కావడంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. బకాయిలు ఉన్న మిల్లర్ల విషయం లో ప్రభుత్వం సీరియస్ గా ఉంది. డిఫాల్ట్ మిల్లులు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 20 పైచిలు కు డిఫాల్ట్ మిల్లులు ఉన్నాయి. ఈ మిల్లులకు ధాన్యం కేటాయించడంలో షరతులు విధిస్తున్నారు. సక్రమంగా సిఎంఆర్ ఇచ్చిన మిల్లులకు పది నుంచి 25 బ్యాంకు గ్యారంటీతో ధాన్యం కేటాయిస్తారు. గతంలో డిఫాల్ట్ బకాయిలు పూర్తి చేసిన మిల్లుల యాజమాన్యాలు 25 బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సి ఉంటుంది. కొందరు బకాయిలు పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వం విధించిన 25 జరిమానా చెల్లించని వారు ఉన్నారు. వీరు 25 బ్యాంకు గ్యారెంటీ తో పాటు ఇద్దరు మిల్లర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా గ్యారెంటీ పొందాల్సి ఉంటుంది. పౌర సరఫరాల శాఖ తో సకాలంలో నిబంధనల ప్రకారం బియ్యం పెడతామని ఒప్పంద పత్రాల కూడా ఇవ్వాలి. లేని పక్షంలో శాఖ అధికారులు తీసుకునే చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సిఎంఆర్ బకాయిలు పెద్ద మొత్తంలో ఉండడంతో ధాన్యం కేటాయింపులు ఈ యాసంగి సీజన్లో నిబంధనలు పకడ్బందీగా అమలు చేసేందుకు సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.




## మానవత్వం చాటుకు న్న దేవి మెడికల్ యజమాని



**చిలుకూరు, ప్రభాత వార్త మార్చి 29 :**

మండల కేంద్రంలో జగ్జీవన్ రామ్ నగర్ కాలనీకి చెందిన కందుకూరి గురవయ్య గత ఐదు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు . అతని భార్య కూడా చనిపోవడంతో, వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు వాళ్లది నిరుపేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కోదాడ దేవి మెడికల్ యజమాని సుధాకర్ మానవతా దృక్పథం తో వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా వారి కు టుంబ సభ్యులకు 50kg బియ్యం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, నూకపంగు మణికంఠ, మల్లెపంగు చిరంజీవి, కందుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్టెరిలైజేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలంటూ వినతి.

**రాజాపేట మార్చి 29 ప్రభాతవార్త**

రాజపేట మండల కేంద్రానికి చెందిన మర్ర కవిత వెంకటేశం, జయశ్రీ జగదీష్ , సామాజిక చైతన్య వేదిక సభ్యులు ఆలేరు మండల ప్రజలు రైతుల పక్షాన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేసేందుకు సిద్ధంగా ఉన్నారు.. లేఖ సారాంశం ఈ విధంగా ఉంది...... ఎందరో ప్రజలను, రైతులను ఇబ్బందులు పెడుతున్న కోతుల గురించి వాటి సంతాన నియంత్రణ కొరకు జిల్లాలో ఒక సంతాన నియంత్రణ దవాఖాన స్టెరిలైజేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఏకైక లక్ష్యంతో వున్నారు. ముత్తాతే కదా ఈ ఖికొఖిఖి వాటికి లేదు వావి వరసల ఖిస్మతిఖి అందుకే దాటిపోయింది సంతానపు ఖివరిమితిఖి అడ్డూ అదుపూ లేనిదే వాటి ఖిరీతిఖి కుంటుపడుతోందని, ప్రస్తుత ఆహార ఆర్థిక ఖిప్రగతిఖి విసిగి వేసారిపోతుందన్నారు. మానవ ఖిజాతిఖి ఇక మనకు మిగిలేది దుర్ ఖిగతిఖి మేల్కొనకపోతే అంతా అధోఖిగతిఖి అన్నారు. ఇందుగలదు అందులేదని సందేహము వలదు అన్నట్టుగా ఈ మధ్య కాలములో ప్రతీ ఊరిలో కోతుల బెడద ఎక్కువగా ఉందని, వాటి స్వైర విహారము వలన సమస్త ప్రజానీకానికి ఎన్నో రకాలుగా ఇబ్బందులు కలుగుచున్నవని, ఏ మాత్రము మానవాళికి ఉపయోగపడక, చేటు తెచ్చే విధముగా, పంటలను, కూరగాయలను, పండ్లు మొక్కలను పాడు చేస్తూ, నానా భీభత్సము సృష్టిస్తున్న ఈ కోతులను నియంత్రించకపోతే మానవాళికి పెను ప్రమాదముగా మారే అవకాశము ఉన్నదని పేర్కొన్నారు. వ్యవసాయదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు అందరూ ఆలోచించి, తగు పరిష్కారము చూపవలసిన సమయము ఆసన్నమైనదని, ఏ మాత్రము ఆలస్యము చేసినా భారీ మూల్యము చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు గ్రామస్తులు నీళ్ళు, పారిశుద్ధము, అభివృద్ధి ల గురించి అడగకుండా కేవలము కోతుల బాధ నుండి విముక్తి కలిగించమని అడిగినారంటే వారి ఇబ్బందులు కష్టాలు ఏ విధముగా ఉన్నాయో అర్థము చేసుకోవచ్చన్నారు. వాటి బాధ నుండి విముక్తి కలిగిస్తానని హామీ ఇచ్చిన వారికే ఓటు వేసి గెలిపించారని తెలుస్తోంది. సర్పంచులుగా గెలిచి ఇచ్చిన మాటకు కట్టుబడి, లక్షల రూపాయలు వెచ్చించి దూర ప్రాంతాలకు తరలించారని కూడా తెలుస్తుంది. కాని అది తాత్కాలిక ఉపశమనమే కాని శాశ్వత పరిష్కారము కాదని, ఇటు పాలకులకు ఆర్థిక నష్టమే తప్ప ఏ మాత్రము ప్రయోజనము లేకుండా పోతుందన్నారు. అదుపు లేకుండా వాటి సంఖ్యను అపరిమితముగా పెంచుకుంటూ పోయి మన ఆహార ప్రగతి. ఆర్థిక ప్రగతి కి పెద్ద గుది బండలుగా మారిపోన్నాయని, మానవ మనుగడ, ఉనికి ప్రశ్నార్థకము అయ్యే పరిస్థితి కళ్ళ ముందు కనబడుతుందన్నారు .

ఏ మాత్రము ఆలస్యము చేయకుండా స్పందించాల్సిన సమయము ఆసన్నమైనదని లేకపోతే భవిష్యత్తులో ఎన్నో పెను సవాళ్లను ఎదుర్కోవాల్సి రావచ్చన్నారు.. గత పది సంవత్సరాలుగా ప్రజాసేవకుడిగా, ప్రజల మనిషి గా ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఒక వరముగా భావించే సహృదయునిగా పేరు తెచ్చుకుంటూ ప్రజల హృదయాలలో గొప్ప నాయకునిగా ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఈ కోతుల బెడదకు శాశ్వత పరిష్కారమయిన ఖిసంతాన నియంత్రణ దవాఖానఖి ను యాదాద్రిభువనగిరి జిల్లాలో ఏర్పాటు చేసి ఈ సామాజిక సమస్యను పరిష్కరించాలని కోరుతున్నట్లు చెప్పారు.

## ఈనెల 31న జిల్లా స్థాయిలో ఎంపికలు

**నడిగూడెం, మార్చి 29, ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్ లలో క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల నిమిత్తం ఈనెల 31న జిల్లాస్థాయిలో ఎంపిక పోటీలు జరగనున్నాయి. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నాలుగవ తరగతి చదివే విద్యార్థులకు ఎంపికలో పాల్గొనే అవకాశం ఉంది. ఈసారి నేరుగా జిల్లా స్థాయిలోనే పోటీలు జరుగుతున్నాయి. జిల్లాలో నాలుగవ తరగతి చదివే విద్యార్థులు ఈనెల 31న జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు హాజరు కావలసి ఉంది. జిల్లాస్థా యిలో ఎంపికైన విద్యార్థులను రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన పదిమంది బాలురు, పదిమంది బాలికలకు ఎంపిక చేసి పాఠశాలల్లో ప్రవేశం కల్పిస్తారు. నాలుగో తరగతి చదివే విద్యార్థులు 1 సెప్టెంబర్ 2017 నుంచి 31 ఆగస్టు 2018 మధ్య జన్మించి ఉండాలి. 8 నుంచి 9 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలి. చదువుతున్న పాఠశాల నుండి స్టడీ సర్టిఫికెట్, జనన ధృవపత్రం, 5 పాస్ ఫోటోలు, ఆధార్ కార్డు, కుల ఆదాయ ధ్రువపత్రాలతో ఈ నెల 31న సూర్యాపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే పోటీలకు హాజరుకావాలని అధికారులు కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**నడిగూడెం, మార్చ్ 29, ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ వేడుకలు పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని విశ్వవిఖ్యాత నటసార్వభౌమ యుగపురుషుడు స్వర్గీయ ఎన్టీఆర్ 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీ స్థాపించారని. తెలిపారు. పేద ప్రజలకు కూడుగూడు అనే సిద్ధాంతం ప్రజల్లో చైతన్యం సమాజంలో అణగారిన బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా గుర్తింపు తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీని తెలిపారు. సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరంగుల వీరన్న, పల్లపు నాగేశ్వరరావు, కుక్కడపు అచ్చయ్య, థామస్, ఖాసీం, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైకోర్టు అడ్వకేట్ వెంకట్ యాదవ్ సన్మానం..

**ఆలేరు మార్చి 29, ప్రభాతవార్త :**



ప్రముఖ అడ్వకేట్, హైకోర్టు మాజీ ప్రభుత్వ ప్లీడర్, సీనియర్ న్యాయ వాది, పేదల పక్షపాతి, న్యాయం కోసం కొట్లాడే ప్రజల మనిషి, చలకాని వెంకట్ యాదవ్ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా ప్రేమ సేవాసదనం స్వచ్ఛంద సేవ సంస్థ, ఆలేరు ఆధ్వర్యంలో హైదరాబాదులో ఆదివారం కలుసుకొని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, తన సేవా ని రతిని చాటుకుంటూ న్యాయాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సేవా సదనం ఫౌండర్, ఆలేరు మాజీ సర్పంచ్, ఆకవరం మోహన్ రావు, డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షిద్ పాషా, దూడం మధు, చెక్క పరశురాములు తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

**ఆలేరు, మార్చి 29 ప్రభాతవార్త**



ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన కోనూరి బాలమ్మ, గ్యార అంజయ్య లు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీర్ల అనిత, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఆదివారం పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసుల సతీష్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నోముల చంద్రశేఖర్, వార్డు సభ్యుడు పల్లె మధు, పేరప్ప స్వామి, కోరుటూరి సతీష్, గుమ్మడి సోములు, కోరుటూరి సిద్దులు, కోరుటూరి భిక్షపతి, మారగని మధు, గుమ్మడి సత్తయ్య, కోరుటూరి సోమేశ్వర్, కోరుటూరి రామచందర్, అయిలీ నర్సింలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు




## అమ్మకు అక్షరం పరీక్షలనిర్వహణ

**త్రిపురారం. మార్చి 29,ప్రభాత వార్త:.**

స్వయం సహాయక సంఘాల్లోని వయోజనులైన నిరక్షరాస్యు లై న మహిళలను అక్షరాస్యులుగా చేసే కార్యక్రమంలో భాగంగా మూడు నెలలుగా" అమ్మకు అక్షరమాల " పేరిట నిర్వహించిన అభ్యసన కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుర్తించిన కేంద్రాలలో అమ్మకు అక్షరం పరీక్షలు ఆదివారం నిర్వహించినట్లు ఏపీఎం కానూరి నాగేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్న గ్రామ పంచాయతీలలో 1150 మంది మహిళ సభ్యులను కనీసం తెలుగు చదవడం, రాయడం, అంకెలను గుర్తించడం, తీసివేతలు, కూడికలు వంటివి నేర్పించేందుకు అక్షరాస్యతా కేంద్రాలలో స్థానిక వివోఏలు వాలంటీర్లుగా నవభారత్ సాక్షరత క్రింద ఉల్లాస్ పే రిట నిర్వహిస్తున్న వంద రోజుల ఈ కార్యక్రమం అమల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం "అమ్మకు అక్షరమాల" పేరిట కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వాలంటీర్లకు మార్గదర్శ పుస్తకాలు, నిరీక్షణ మహిళలకు అక్షర వికాసం పుస్తకాలు పంపిణీ చేసి



ఇప్పటివరకు నేర్చుకున్న అంశాలపై పరీక్షలు నిర్వహించగా 504 మంది పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే మహి ళ సభ్యులు ఆధార్ తదితర గుర్తింపు కార్డులను పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లాలన్నారు. పరీక్షా ఫలితాలను ఏ బి సి గ్రేడులుగా ప్రకటిస్తారన్నారు. పరీక్షలు బాగా రాసి ఆసక్తిగల అభ్యర్థులకు భవిష్యత్తులో దూరవిద్య ద్వారా పదవ తరగతి ఇంటర్ డిగ్రీ చదివేందుకు అవకాశాలున్నాయన్నారు. పరీక్షల నిర్వహణలో స్థానిక సీసీలు బాలు నాయక్, అన్నపూర్ణ, నాగేంద్రమ్మ , హేమ నాయకులు పరిశీలించినట్లు తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 29:**

ప్రజలు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఆదివారం హాలియాలో పోలీసులు నాకా బంది నిర్వహించారు. ఈ సందర్భంగ మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి ఉల్లంఘన దారులపై చర్యలు తీసుకున్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలను ఇవ్వవద్దని ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు



చోటు చేసుకుంటున్నాయని ప్రజలు రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను నివారించడంలో పోలీసులకు తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో హాలియా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పైలాన్ కాలనీ ఆలయంలో ప్రత్యేక పూజలు

**. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 29**

నాగార్జునసాగర్ పట్టణంలో స్థానిక పోలీసు యంత్రాంగం ప్రత్యేకంగా నిర్వహించిన ఉప్పలమ్మ అమ్మవారి వారోత్సవాలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా జరిగాయి.పైలాన్ కాలనీ పాత పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలయం వద్ద నిర్వహించిన ఈ వేడుకలకు విశేష స్పందన లభించింది.నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ శ్రీను నాయక్,ఎస్ఐ ముత్తయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,శాంతిభద్రతలు సజావుగా సాగాలని కోరుకుంటూ పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు స్థానిక సీఐ,ఎస్ఐల ఆహ్వానం మేరకు పట్టణ విలేకరుల బృందం ఆలయాన్ని



సందర్శించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. విలేకరులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమం ఏఎస్ఐ గురునాథం,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ ఫోటో 4స్వేచ్ఛ సమానత్వం అందించిన మహనీయుడు అంబేద్కర్

**బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమానత్తులు కల్పిస్తూ, స్వేచ్ఛ, సమానత్వం అందించిన మహనీయుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సర్పంచ్ కడెం పాండురంగం అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 40 వ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ కడెం పాండురంగం మాట్లాడుతూనిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. సమాజంలో అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని అన్నారు. ఈకార్యక్రమంలో కొండమడుగు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు సభ్యులు కాడిగళ్ల బాబురావు, వార్డు సభ్యులు మంద



భాస్కర్, బొడ్డు రజిత భాస్కర్,మాజీ సర్పంచ్ శివగళ్ల ఇస్తరి, దేవస్థాన మాజీ చైర్మన్ భూషపాక మల్లేష్, జల్లి అంజయ్య, దేశం శ్రీకాంత్ గౌడ్, మంద భూపాల్, మంద ఉప్పలయ్య, కడెం సాయి ప్రసాద్, మంద శ్రీశైలం, బొడ్డు శివ బాబు, మంద భాస్కర్, కడప పవన్, చిన్నగల్ల స్వామి, ముల్గారం ముఖేష్, ముల్గారం భరత్, చిన్నగల్ల రాము, ముల్గారం లోకేష్, కాడిగళ్ల ఓంకార్, కాడిగళ్ల భార్గవ్, బాబు, మనీ, ప్రణయ్, అఖిల్, తదిపరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మిర్యాలగూడ,మార్చి 29 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోనిటి.తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ 44వ ఆవిర్బవ దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణ పార్టీ అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ బడుగు బలహీన, అట్టడుగు వర్గాల కోసం తెలుగు జాతి కోసం పార్టీ నీ అంకితం చేశారన్నారు. టీడీపీ వచ్చిన తర్వాతే బిసి,ఎస్సి, ఎస్టి లకు రాజ్యాధికారం వచిందన్నారు. అనంతరంస్థానిక బస్టాండ్ ఎదుట గల ఎన్టీఆర్ విగ్రహానికి నుకు పార్టీ శ్రేణులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు చిలకల వెంకన్న యాదవ్,పట్టణ ఉపాధ్యక్షులు గర్దాస్ ప్రభాకర్ టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు ముక్కర అంజిబాబు ఉప్పాల పాటి గోపాలకృష్ణ, ఏచూరి అనంతరాములు, నూక పంగు కాశయ్య, రావిరాల నాగేందర్, పొట్ల శంకర్ రావు, అనుముల సైదులు, పొనుగోటి వెంకటేశ్వరావు, నుసుమ్, నగేష్, మున్నా పాల్గొన్నారు



## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**త్రిపురారం, మార్చి 29. ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షులు సభా బలరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం" సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు" అనే సిద్ధాంతంతో పార్టీ స్థాపించిన ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వంతో పార్టీ పనిచేస్తుందన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు సామాజిక న్యాయం సాధన దిశగా పార్టీ పని చేస్తు దన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దాసరి సైదులు, నాయకులు జిల్లేపల్లి ఉపేందర్ నాయుడు తదితరులున్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు భూమి చదును

**బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త:**



మండలం లోని పడమటి సోమారం గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం ప్రభుత్వ భూమిని చదును చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల శ్యామ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి, పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ జడ్పీటీసీ సందిగారి బస్వయ్య, గడ్డం బాల్ రెడ్డి, వాకిటి సంజీవ రెడ్డి, సర్పంచ్ బద్దం అంజయ్య, ఉపసర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్, రైతు సన్నఘ చైర్మన్ ఎర్రబోతు శ్రీనివాస్, ఆల్వ రామకృష్ణ రెడ్డి, బొమ్మగోని బస్వయ్య గౌడ్,ఆల్వ మోహన్ రెడ్డి, కుంబం భాస్కర్ గౌడ్, ఆలేటి రామ్ కొండల్, ఆల్వ ఆనంత రెడ్డి, బద్దం బిక్షపతి,ఆల్వ లింగా రెడ్డి, కుంబం సుభాష్, బలరాం, కిషోర్ రెడ్డి, కుదుస్, ఉస్మాన్ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా రైతులకు సహకరించిన ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు

## మండలంలో పరీక్షల నిర్వహణ



రాజాపేట మార్చి 29 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ డి ఆర్ డి ఏ పి డి ల సలహాల సూచనల మేరకు ఆదివారం మండలంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వయోజన విద్య కు సంబంధించిన ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి, ఎన్ ఐ ఒ ఎస్ పరీక్షలు నిర్వహించారు. మండలంలో మొత్తం 754 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఏపీఎం బొమ్మ నరహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీలు, వివ ఓ లు పాల్గొన్నారు.

## తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు

నడిగూడెం, మార్చి 29, ప్రభాతవార్త :

మండల కేంద్రం నడిగూడెంలో ఆదివారం స్థానిక ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. సామాజిక అంశాలు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, మైనర్ డ్రైవింగ్, తప్పుడు మార్గంలో వాహనాలు నడపడం, సైబర్ మోసాల నివారణ, డ్రగ్స్ గంజాయి నిర్మూలన, సామాజిక భద్రత పౌరుల బాధ్యత అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఎస్ఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో నియమ నిబంధన పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తప్పుడు మార్గంలో వాహనాలు నడపడం వల్ల, ఎక్కడ పడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నందున తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు అని కోరారు. వాహనాలపై పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం ప్రయాణికులను రవాణా చేయడం వల్ల వాహనం అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదమని పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే అవగాహన లోపంతో వేగంగా వాహనాలను ప్రమాదాలకు గురవుతూ ఇతరులను ప్రమాదాలకు గురి చేస్తారని తెలిపారు. పెద్ద వాహనదారులు ప్రయాణ సమయంలో జంక్షన్లు, ప్రమాదాల స్థలాలు, గ్రామీణ రోడ్ల వద్ద అప్రమత్తంగా వాహనాలు నడపాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చునని సూచించారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడ తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను కూచిపూడి వెంకటేశ్వరరావు ఆవిష్కరించగా కేక్‌ను మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరాజు, తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి అభిమానులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దూపాటి భద్రరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, కొమ్మినేని రామయ్య, ఎల్లంకి వెంకటేశ్వర్లు, నాసగోని సురేష్‌బాబు, తుమ్మలపల్లి రామారావు, మూకర దోనేష్, గుండ్ల నాగయ్య, దుగ్గిన్ని వెంకటేశ్వర్లు, మొక్కా కృష్ణార్జున్, నారపోగు ప్రసాద్ పాల్గొన్నారు.

## ఉల్లాసమ్మకు అక్షరమాల పరీక్ష
## పేదరికం నుండి బయటపడేందుకే పరీక్షలు అంటున్న అధికారులు

తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అక్షరమాల పరీక్ష విజయవంతమైంది. మండల పరిధిలోని పినపాక గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు సమక్షంలో ఎంపిడిఓ ఏ. శ్రీధర్ రాజు, ఏపిఎం రవికుమార్‌లు మహిళలకు పరీక్షలు నిర్వహించి పర్యవేక్షించారు. పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా ఎంపిడిఓ, ఏపిఎం, సంబంధిత విఓలు పర్యవేక్షించారు. మండల వ్యాప్తంగా గత తొమ్మిది నెలల నుండి అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా ఎనిమిది వాలంటీర్లు, ముగ్గురు విఓఏలు గ్రామంలోని 120 మందికి విద్యాబుద్ధులు నేర్పించారు. మండల వ్యాప్తంగా 2760 మంది మహిళలను వయోజన విద్య కార్యక్రమంలో అక్షరాలు నేర్పించి ఆదివారం పరీక్షలు నిర్వహించగా మొదటి విడతగా 1540 మంది పరీక్షకు అర్హత సాధించడం జరిగిందని వివరించారు. పరీక్షల్లో వ్రాయడం, చదవడం, గుర్తించడం , గణితం మరియు సామాజిక అంశాలను పొందుపరచి పరీక్షా పేపర్‌గా రూపొందిద్దారు. మహిళలు ఐదు దశాబ్దాల వయస్సు నిండిన వారు కూడా పరీక్షలకు ఉత్సాహంగా హాజరయ్యారు.

## ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం



చండూరు, మార్చి29, ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథలను ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మున్సిపల్ కౌన్సిలర్లు కోడి సుష్మ వెంకన్న, కటికం రమేష్, తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, కలిమికొండ



పారిజాత జనార్ధన్, బుషిపాక వాసు, కొండ్రెడ్డి మధు, సామ సుజాత యాదవరెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు గోన సత్యనారాయణరావు, రిటైర్డ్ ఉద్యోగులు గాలంక జీవరత్నం, పోలా జగతయ్య, పాల్వాయి నరసింహారెడ్డి, రాజలింగం మహబూబ్, శేఖర్, ముత్తయ్య సోమయ్య, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులను, గుడుంబా తయారిని అరికట్టాలి
## ...ఎస్ఐకి మహిళా సంఘాల వినతి



నాంపల్లి, మార్చి29, ప్రభాతవార్త:

నాంపల్లితోపాటు ఆవాస గ్రామాలలో బెల్టుషాపులు, నాటు సారాయి తయారి అరికట్టాలని కోరుతూ మహిళా సంఘాల సభ్యులు ఆదివారం స్థానిక ఎస్ఐ కె. లింగారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాంపల్లిలో, మండలంలోని వివిధ గ్రామాలలో ఆక్రమంగా బెల్టుషాపులు నిర్వహిస్తూ విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా నాటు సారాయి తయారు చేసి అమ్ముతూ యువకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. కల్తీ మద్యం, గుడుంబా సేవించి యువత చిన్నవయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారని వాటిని అరికట్టి కుటుంబాలను కాపాడాలని ఎస్ఐని కోరారు. గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మద్యానికి బానిసై మరణించడంతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని తెలిపారు. లైసెన్సులు పొందిన వైన్స్‌షాపుల యజమానులు బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ, డైరెక్టుగా వారికి సరఫరా చేస్తున్నారని, పగలు రాత్రి తేడా లేకుండా అడ్డు అదుపులేకుండా గ్రామాలలో యువకులు, పెద్దవారు మద్యం సేవించి తమ ఆరోగ్యాలను పాడు చేసుకోవడంతోపాటు ఆర్థికంగానష్టపోతూ వారి కుటుంబ సభ్యులు అనాథలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్టుషాపుల నియంత్రణకు ఉద్యమిస్తున్న మహిళకు ప్రతి ఒక్కరూ సహకరించి వాటిని అరికట్టేందుకు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు బి. ఇందిర, మండల సమైఖ్య కార్యదర్శి పి. అరుణ, వివఓ మండల అధ్యక్షురాలు ఎస్‌కె. సైదాబేగం, మహిళా సంఘాల సభ్యులు వెంకటమ్మ, లింగమ్మ, సుహాసిని, అరుణ, లలిత, సుజాత, స్వర్ణ, సుకన్యమ్మ, సుమ, సిరి, హేమలత, ఉర్మిళ, నవనీత, పరమేశ్వరి, స్వాతి, కోటేశ్వరి, ప్రమీల, వెంకటమ్మ, జయమ్మ, అంజమ్మ, ముత్యవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను కలిసిన .టిఈఈ 1104 యూనియన్ నాయకులు



చండూరు, మార్చి29, ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను ఆదివారం చండూరులో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యంకు టిఈఈ 1104 యూనియన్ 2026 నూతన క్యాలెండర్‌ను బహుకరించి శాలువతో ఘనంగా సన్మానించారు. విద్యుత్ సంస్థలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను వారు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ విద్యుత్ రంగంలో గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే ఉద్యోగులు కార్మికుల సమస్యలను విద్యుత్‌శాఖ మంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న, రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్ నిరంజన్ అలీ, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ నాయకులు షరీఫ్, సజ్జు, చంద్రమౌళి, విజయ్, పాల్గొన్నారు.

## టిడిపి 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చండూరు, మార్చి29, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం కస్తాల ఎక్స్ రోడ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం అబ్బనబోయిన అంజయ్య యాదవ్ మాట్లాడుతూ 1982న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. రానున్న కాలంలో రాష్ట్రంలో కూడా తెలుగుదేశం బలపడుతుందన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, మాజీ మండల అధ్యక్షులు ఎర్రజెల్ల లింగయ్య, మున్సిపల్ అధ్యక్షులు గంట అంజయ్య, బొమ్మగాని కృష్ణయ్య, బోడ బిక్షమయ్యగౌడ్, సాయం రాములు తదితరులు పాల్గొన్నారు.

## గురువయ్య కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయండి

చిలుకూరు, మార్చి 29 ప్రభాతవార్త :

ఇటీవల మరణించిన కందుకూరి గురువయ్య కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వెంటనే మంజూరు చేసి, ప్రభుత్వం ఆదుకోవాలని బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు కోరారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అతి పేదరికంతో ఆ కుటుంబం జీవనం గడుపుతోందన్నారు. గాలి వస్తే లేచిపోయే విధంగా, వానొస్తే వరద పారే విధంగా వారి ఇల్లు దుస్థితి ఉందన్నారు. గురువయ్య భార్య కొంతకాలం క్రితమే మృతి చెందిన విషయం విదితమే. తల్లిదండ్రులు లేక పేదరికంతో బాధపడుతున్న వారి పిల్లలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి, ఆదుకోవాలని రాములు కోరారు.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

### – తెవ్యకాసం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు

**నకిరేకల్, మార్చి 29, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (తెవ్యకాసం) జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్నవెంకులు డిమాండ్ చేశారు. ఆదివారం నకిరేకల్ మండలంలోని ఓగోడు గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్యాస్ ధరల పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, సాధారణ ప్రజలపై భారాలు పెరిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాల నేపథ్యంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరతను కృత్రిమంగా సృష్టించి వ్యాపారులు ప్రజలపై అదనపు భారాలు మోపుతున్నారని ఆరోపించారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒకవైపు కొరత లేదని చెబుతూనే, మరోవైపు ధరల పెరుగుదలను అరికట్టడంలో విఫలమైందని విమర్శించారు. గ్యాస్ కొరత కారణంగా ఇప్పటికే అనేక హోస్టళ్లు మూతపడినట్లు తెలిపారు. అలాగే ప్రపంచ యుద్ధ పరిస్థితులను నిలిపివేయడానికి అమెరికాపై ఒత్తిడి తీసుకురావాలని, దేశంలో పార్లమెంట్ స్థానాల పెంపు విషయంలో అన్ని



రాష్ట్రాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా దక్షిణ భారత రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రాచకొండ వెంకన్న, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మర్రి బక్కయ్య, నాయకులు అక్కెనపల్లి సైదులు, చిట్టిపాక విజయ్, ఉపేందర్, ముత్తయ్య, భాషపాక జానకమ్మ, అండాలు, శోభ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం

### సర్పంచ్ సుంకరబోయిన సంధ్య వెంకన్న



**కట్టంగూర్, మార్చి 29, ప్రభాతవార్త,** గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా మండలంలోని ముత్యాలమ్మ గూడెంలో నిర్వహించిన ఉచిత చెవి ముక్కు గొంతు (ఈ.యన్.టి.) వైద్య శిబిరం విజయవంతమైంది. జిల్లా కేంద్రంలోని ప్రముఖ చిన్మయి హాస్పిటల్ కు చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ చెవుల శ్వేత ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచి సుంకరబోయిన సంధ్య వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరాలకు వెళ్లి ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేద ప్రజల కోసం డాక్టర్ శ్వేత తమ గ్రామంలో ఈ శిబిరం నిర్వహించడం ఎంతో సంతోషకరమని, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా ముక్కు, గొంతు సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చే అలర్జీలు, వినికిడి లోపాలు, గొంతు ఇన్ఫెక్షన్ల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల ను స్వయంగా వివరించారు. అనంతరం ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాయప్ప, గ్రామ పెద్దలు మేకల శంకర్, బంటు రాంబాబు, అలెగ్జాండర్, మొర్సు వెంకన్న, కృష్ణయ్య, అంగన్వాడీ టీచర్ కళమ్మ, తరాల పరమేశ్ యాదవ్, గాలి సంధ్యారాణి, నాగార్జున, చైతన్య చిన్మయి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెర్వు అన్నారంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

కట్టంగూర్, మార్చి 29, ప్రభాతవార్త,

మండలంలోని చెరువు అన్నారంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలుగుదేశం పార్టీ మాజీ దళిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భువనగిరి పార్లమెంట్ అడహాక్ కమిటీ మెంబర్ గద్దపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గద్దపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1982, మార్చి 29న అన్న నందమూరి తారకరామారావు చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం జరిగిందని, టిడిపితోనే పేదలకు అన్ని విధాలుగా మేలు చేకూరిందన్నారు. కారణజన్ముడు నందమూరి తారక రాముడు మహోన్నతమైన తెలుగుదేశం పార్టీని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చల్లగా కాపాడు కుంటూ వస్తున్న , ప్రజల పక్కన నిలబడి ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అని కీర్తిస్తున్న భారతదేశంలో ఒకే ఒక వ్యవస్థ మా తెలుగుదేశం



వ్యవస్థ, ఆ తెలుగుదేశం 44 వసంతాలను పూర్తిచేసుకుని సగవర్వంగా నిలబడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల మల్లయ్య, . తెలుగుదేశం పార్టీ కార్యదర్శి విద్యా కమిటీ వైస్ చైర్మన్ గాజుల బిక్షం, టిడిపి ఉపాధ్యక్షులు మాద సైదులు, తలకొప్పుల యాదయ్య, గదపాటి ఎల్లయ్య తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొగ్గుల దానలో యువత చేయూత

డిండి, మార్చి 29, ప్రభాతవార్త,



మండల పరిధిలోని బొగ్గుల దాన గ్రామంలో యువత చేయూత అనే నినాదంతో ఎవరు మరణించినా కులమత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఏదో ఒక విధంగా సహాయం చేయాలన్న సంకల్పంతో ఈ గ్రూపు ఏర్పాటు చేసిన విషయం విధితమే. అందులో భాగంగా ఆ గ్రామంలో ఎవరు మరణించిన వారికి పదివేల రూపాయల ఆర్థిక సాయం చేస్తూ వచ్చారు. ఇటీవల మరణించిన ఈరపాక ప్రభాకర్ అతని కుటుంబానికి ధైర్యం చెబుతూ వారి యొక్క కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బొగ్గులదోన గ్రామ మాజీ సర్పంచ్ తండు చంద్రయ్య గౌడ్ తదితర ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి గౌడ సంఘం విరాళం

**చిట్యాల, మార్చి 29, ప్రభాతవార్త :** చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి చిట్యాల గౌడ సంక్షేమ సంఘం సభ్యులు తమవంతు విరాళాన్ని అందజేశారు. గౌడ కుల దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఇప్పటికే పలువురు గౌడ సోదరులు వ్యక్తిగతంగా విరాళాలు అందించగా, ఆదివారం గౌడ సంఘం తరపున విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తవాలని, అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని సంఘ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మారగోని రమేష్ గౌడ్, పెద్దలు పుల్లెంల కోటయ్య గౌడ్, ఉపాధ్యక్షులు పంతంగి వెంకన్న గౌడ్, ఉయ్యాల మల్లేష్ గౌడ్, మేకల సురేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు బొడ్డు శంకర్ గౌడ్, కాసుల రాములు గౌడ్, నాతి రమేష్ గౌడ్, పంతంగి శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## సీసీ రోడ్డు పనులు ప్రారంభం ప్రారంభించిన సర్పంచ్

శాలిగౌరారం, మార్చి 23, ప్రభాతవార్త :



శాలిగౌరారం మండలంలోని బండమీదిగూడెం గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ పథకం ద్వారా నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ అన్నెబోయిన పుష్ప సుధాకర్ ఆదివారం కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రోడ్డు, డ్రెయినేజీల నిర్మాణం చేపడుతోందని తెలిపారు. పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కప్పల పవిత్ర లింగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు యానాల వీరారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అన్నెబోయిన శ్రీనివాస్, వార్డు సభ్యులు కప్పల యాదగిరి, అన్నెబోయిన కృష్ణవేణి కిరణ్, నాయకులు మెట్టు రాములు, బంటు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ పట్టాభిషేకం, ఏకాదశి హోమం

కట్టంగూర్, మార్చి 29, ప్రభాతవార్త,



శ్రీరామనవమి వేడుకలలో భాగంగా నిర్వహించే శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వార్షిక ఏకాదశి హోమం నిర్వ హించి అనంతరం స్వామివారి పట్టాభిషేకాన్ని వేదమంత్రాలతో, భక్తుల జయ జయద్వనాలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ శశిరేఖ దంపతులు, ఈపూరి రవీందర్ రమ్య దంపతులు, కొంపెల్లి లక్ష్మయ్య మంగమ్మ దంపతులు, ఇల్లందుల సంధ్య, ఆలయ కమిటీ సభ్యులు కడవేరు కృష్ణవేణి, కొత్త శోభ, కోమటి భాస్కర్, కాపుగంటి నరేష్ తదితరులున్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::

మండలంలోని లక్ష్మీదేవిపేట లో త్వరలో ఏర్పాటు చేయబోయే గ్రామీణ గ్రంథాలయానికి ప్రభుత్వ ఉపాధ్యాయుడు పెండ్యాల సెలేంద్రం పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ఉచితంగా అందజేశారని, అలాగే నర్సాపూర్ గ్రామానికి చెందిన హైదరాబాద్ లోని ఈటీవీ సీనియర్ పాత్రికేయుడు ఎండి రజాక్ సైతం పుస్తకాలను అందజేసి సహకరించారని కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు సర్వర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# దేవరకొండలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దేవరకొండ, మార్చి 29,ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా 44 వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29న స్థాపించి కేవలం 9 నెలలలోనే అధికారంలోకి తీసుకువచ్చిన నాయకుడు అన్న ఎన్టీఆర్, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చిన తర్వాత పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు పరచి అదేవిధంగా రెండు రూపాయల కిలో బియ్యం,జనతా వస్త్రాలు, రైతులకు విద్యుత్తు 50 రూపాయలకే అందించిన ఘనత అన్న ఎన్టీఆర్. ప్రతి పేదవానికి కూడు గూడు గుడ్డ అందినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని ఆరోజు ఎన్టీఆర్ చెప్పారు అదేవిధంగా తాలూకాలను రద్దుచేసి మండలిక వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల దగ్గరకు పాలన తీసుకువచ్చారు.తెలుగుదేశం పార్టీ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహాయుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగువారి కీర్తి ప్రతిష్టలు యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ ఆయన చూపించిన మార్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాటిని ముందు తీసుకు వెళుతున్నారు అటువంటి పార్టీలో మేము ఉండడం మాకు ఎంతో గర్వకారణం అని తెలుగు వారు ఎక్కడున్నా ముందు వరసలో ఉండాలని కోరుకునే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అమరేందర్ రెడ్డి , చందంపేట మండల అద్యక్షుడు బ్రహ్మ చారి,దేవరకొండ మండల అధ్యక్షుడు గార్లపాటి శ్రీను,గుడిపల్లి మండల అధ్యక్షుడు ఏలేటి నరసింహ,నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు బోడ దనయ్య, గార్లపాటి కృష్ణ ,చింతపల్లి మాజీ సర్పంచి కొమ్ము యాదయ్య, జర్పుల జగన్ ,సత్యం ,రామాచారి ,శ్రీను యాదవ్, ,తదితరులు పాల్గొన్నారు .

# విద్యుత్తు పొదుపు చేస్తేనే.. గృహజ్యోతి

## 200 యూనిట్లు దాటితే విద్యుత్తు బిల్లు చెల్లించాల్సిందే



| | |
|---|---|
| Energy Charges: | 599.80 |
| Fixed Charges: | 16.60 |
| Cust Charges : | 90.00 |
| Electrici Duty: | 8.88 |
| Interest on ED: | 0.00 |
| Surcharges : | 0.00 |
| FSA/FCA Charges | 0.00 |
| Interest on CD | 0.00 |
| Loss/Gain : | -0.28 |
| Bill Amount : | 715.00 |
| GJS Subsidy : | -715.00 |
| Net Amount : | 0.00 |
| Arrears:- | |
| As On 31-03-23: | 0.00 |
| After 01-04-23: | 0.00 |

**చిట్యాల రూరల్, మార్చి 29, ప్రభాతవార్త :** పేదలకు ఉచితంగా విద్యుత్తు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఒక్కో ఇంటికి నెలకు 200 యూనిట్ల విద్యుత్తును అంది స్తోంది. నల్లగొండ జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగు తుండడంతో ఉక్కపోత మొదలైంది. ఉపశమనం కోసం ప్రజలు ఏసీలు, కూలర్ల వాడకం ప్రారంభించారు. విద్యుత్తును పొదుపుగా కాకుండా ఇష్టానుసారంగా వాడితే బిల్లు ఎక్కువగా వస్తుంది. అయితే 200లకు ఒక్క యూనిట్ ఎక్కువ వినియోగించినా మొత్తం విద్యుత్తు బిల్లును చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇప్పటి నుంచే వేసవి పూర్తయ్యే వరకు విద్యుత్తును పొదుపుగా వాడాల్సిన అవసరం ఉందని విద్యుత్ వినియోగదారులకు చిట్యాల మండల ఏఈ రవీందర్ రెడ్డి సూచిస్తున్నారు. చిట్యాల మండలంలో మొత్తం 7 విద్యుత్తు ఉపకేంద్రాలు ఉండగా, 15,346 గృహ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. అందులో 10,407 మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉన్నారు. మార్చి నెలలో గృహజ్యోతి కింద రూ 28.75 లక్షల రాయితీ అందినట్లు అధికారులు తెలిపారు.

### నాణ్యమైన పరికరాలు వాడితేనే మేలు..

- పాతకాలం నాటి బల్బులు, ఫ్లోరోసెంట్ ట్యూబ్‌లైట్లకు బదులుగా ఎల్ఈడీ బల్బులు వాడాలని సూచించారు. అవసరం లేనప్పుడు లైట్లు, ఫ్యాన్లు, టీవీలు, కంప్యూటర్లు ఆపేయాలని చెప్పారు. ఫోన్ చార్జింగ్ పూర్తయ్యాక చార్జర్‌ను ప్లగ్ నుంచి తొలగించాలని సూచించారు.
- నాసిరకం విద్యుత్తు పరికరాలు వాడొద్దు. ఏసీలను వాడకానికి ముందు సర్వీస్ చేయించుకోవాలని, 24 నుంచి 25 డిగ్రీల మధ్య నడపాలని తెలిపారు. ఇన్వర్టర్ ఏసీలు విద్యుత్తు ఆదా చేయడంలో సహాయపడతాయని చెప్పారు. గది చల్లబడగానే ఆటోమెటిక్ గా నిలిచిపోయే ఏసీలతో విద్యుత్తు ఆదా అవుతుందని తెలిపారు. ఫ్రిజ్ వినియోగంలో అవసరాన్ని బట్టి సెట్టింగ్స్ మార్చుకోవాలని సూచించారు.
- విద్యుత్తు గృహోపకరణాలు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) రేటింగ్ 1 నుంచి 5 స్టార్లతో విక్రయిస్తున్నారు. అందులో 5 స్టార్ పరికరాలు కొనుగోలు చేయడం ద్వారా విద్యుత్తు వినియోగాన్ని తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు.

### చిట్యాల మండలంలో ఇలా..

విద్యుత్తు ఉపకేంద్రాలు : 7
మొత్తం గృహ విద్యుత్తు కనెక్షన్లు : 15,346
గృహజ్యోతి పొందుతున్న లబ్ధిదారులు : 10,407
హజ్యోతి మార్చి నెల రాయితీ : 28.75 లక్షలు

# నల్లగొండ మహా నగర అభివృద్ధికి 281.46 కోట్ల బడ్జెట్

## మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



**నల్గొండ టౌన్ మార్చి 29, ప్రభాత వార్త:** నల్గొండ నగర అభివృద్ధికి బంగారు బాటలు వేస్తున్న మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మరోసారి తన దూరదృష్టిని నిరూపించారు.ఆదివారం నల్గొండ పట్టణంలోని మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో 2026 27 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించిన భారీ రూ. 281.46 కోట్ల బడ్జెట్ ను ప్రవేశపెట్టి నగరాభివృద్ధి దిశగా స్పష్టమైన మార్గరేఖను రూపొందించారు.మేయర్ నాయకత్వంలో రూపొందిన ఈ బడ్జెట్‌లో మౌలిక వసతులు, పారిశుద్ధం, తాగునీరు, పచ్చదనం వంటి ప్రధాన రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడం విశేషం. ముఖ్యంగా బలహీన వర్గాలు, మురికివాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటా యించడం ద్వారా సమగ్ర అభివృద్ధి లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.నగరాన్ని ఆధునికంగా తీర్చిదిద్దే దిశగా పార్కులు, మార్కెట్లు, డంప్‌యార్డులు, పార్కింగ్ స్థలాల అభివృద్ధికి కూడా ప్రణాళికలు సిద్ధం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీ గ్రాంట్లు రాబట్టే దిశగా చర్యలు తీసుకోవడం మేయర్ కార్యదక్షతకు నిదర్శనం.మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ అభివృద్ధి వేగం పెరుగు తోందని ప్రజల్లో విశ్వాసం నెలకొంది.బడ్జెట్ వివరాలు (కోట్లలో):పన్ను రాబడి: రూ. 30.25 కోట్లు, పన్నేతర రాబడి: రూ. 27.37 కోట్లు, అసైన్డ్ ఆదాయం: రూ. 12.00 కోట్లు గత మిగులు: రూ. 9.32 కోట్లు, కేంద్ర, రాష్ట్ర గ్రాంట్లు: రూ. 203.01 కోట్లుగా ఉన్నాయి.ఖర్చుల కేటాయింపులు:ఉద్యోగుల జీతభత్యాలు: రూ. 20.27 కోట్లు, పారిశుద్ధం: రూ. 5.76 కోట్లు, విద్యుత్ బిల్లులు: రూ. 7.02 కోట్లు, హరితహారం: రూ. 6.97 కోట్లు, మొత్తం తప్పనిసరి ఖర్చులు: రూ. 40.01 కోట్లు, ఇతర నిర్వహణ ఖర్చులు: రూ. 9.86 కోట్లుగా ఉన్నాయి. అభివృద్ధి పనులు:బలహీన వర్గాలు, మురికివాడలు: రూ. 6.49 కోట్లు, పార్కులు, మార్కెట్లు, డంప్‌యార్డులు, పార్కింగ్: రూ. 2.35 కోట్లు, వార్డుల అభివృద్ధి మూలధన వ్యయం: రూ. 18.45 కోట్లు ఉన్నాయి."అభివృద్ధి పథంలో నల్గొండ" మేయర్ నాయకత్వంలో నగరం ముందుకు దూసుకెళ్తోంది



## నల్లగొండ వార్త

# దేవరకొండలో ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్

### ఏకగ్రీవంగా అమోదించిన వైస్ చైర్మన్,కౌన్సిలర్లు.




**దేవరకొండ, మార్చి 29,ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలోని మునిసిపాలిటీ ఆఫీసులో 202627 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి ఆదివారం బడ్జెట్ సమావేశం నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ గ్రాంట్ కలుపుకొని మున్సిపల్ ఆదాయం 51 కోట్లు 90 లక్షల 79 వేలు 2026 27 సంవత్సరం బడ్జెట్ అంచనా, అదేవిధంగా 55 కోట్ల 25 లక్షల 39 వేల ఖర్చు బడ్జెట్ ను కౌన్సిల్ సభ్యులు, వైస్ చైర్మన్ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం జరిగిందని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లతో సత్వర న్యాయం

## జాతీయ లోక్ అదాలత్ లో 7,624 కేసుల పరిష్కారం

### ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ ప్రతినిధి , ప్రభాతవార్త మార్చి 29 ,** చాలా కాలంగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సాధారణ కేసులను పరస్పర అవగాహనతో చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారా కోర్టులపై భారం తగ్గించడంతో పాటు ప్రజల సమయం డబ్బు ఆదా అవుతుందని నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు . ఇటీవల నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా లోని అన్నీ పోలీసు స్టేషన్ల పరిధిలో డ్రంకన్ డ్రైవ్ 4,182, తక్కువ తీవ్రత కలిగిన స్వల్ప నేరాలలో 2,512,ఐ పి సి నేరాలలో 886 , స్థానిక చట్టాల నేరాల లో 44 కేసుల లో రాజీ కుదిర్చి 7,624 కేసులు పరిష్కరించినట్లు ఎస్పీ తెలిపారు . జాతీయ లోక్ అదాలత్ లో కేసులను వేగవంతంగా పరిష్కరించడం కోసం పోలీస్ శాఖ, న్యాయ విభాగం తో పాటు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో చేసిన కృషి తోనే ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించాలనే ప్రధాన లక్ష్యం నెరవేరిందని తెలిపారు . జాతీయ లోక్ అదాలత్ వంటి కార్యక్రమాల తో క్షణికావేశంలో చిన్న చిన్న ఘటనలలో ఒకరి పై ఒకరు కేసులు పెట్టుకుని చాలా కాలంగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర అవగాహనతో, చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారా కోర్టులపై భారం తగ్గించడంతో పాటు, ప్రజల సమయం డబ్బు ఆదా తో పాటు ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రకటనలో పేర్కొన్నారు . కేసులు పరిష్కారానికి కృషిచేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు , సంబంధిత శాఖల ప్రతినిధుల ను అభినందిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు .

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రామన్నపేట, మార్చి 29 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పార్టీ నాయకులు ఆదివారం స్థానిక సుభాష్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. కేకును కట్ చేసి కార్యకర్తలకు పార్టీ అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కు రాజ్యాధికారం కల్పించాలని మహోన్నత లక్ష్యంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి తిరిగి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ కార్యకర్తలు ఆ దిశగా కృషి చేయాలని ఆయన



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నకిరేకంటి గణేష్, మండల ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, నాయకులు గంజి వీరయ్య, కొంపల్లి వీరేశం, నరసింహ, మోటె రాజు గొప్పల నరసింహ తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**భూదాన్ పోచంపల్లి, మార్చి29, ప్రభాతవార్త:**



మున్సిపల్ కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షులు నరసింహ ఆధ్వర్యంలో 44వ తెలుగుదేశం ఆవిర్భావ వేడుకలు తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో టిడిపి టీడీపీ టౌన్ అధ్యక్షులు కుక్కరి మహేష్, భారత ఆంజనేయులు, భారత భూషణ్, బైరు లక్ష్మయ్య, గంజి కృష్ణ, ఆకుల సత్యం, వేముల వాసుదేవ్, చిలువేరు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## జనంపల్లిలో బిఆర్ఎస్ పార్టీలోకి పలువురి చేరికలు

**రామన్నపేట, మార్చి 29 ప్రభాతవార్త**

మండలంలోని జనంపల్లి గ్రామంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆదివారం ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క నరేందర్, ఉపాధ్యక్షుడు బీరం రాజిరెడ్డిల ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎం.ఎన్ రెడ్డి, చల్లమల్ల బిక్షం రెడ్డి, వంగాల ఎల్లయ్య, మేడబోయిన నవీన్ లతోపాటు సుమారు 20 మంది కార్యకర్తలు చేరారు. పార్టీలో చేరిన వారికి నూతన అధ్యక్షుడు నరేందర్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు



పార్టీలోకి చేరికలు ఊపందుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోశబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు, మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య, ఉప సర్పంచ్ చొప్పరి నరసింహ, వార్డు సభ్యులు నక్క రాములు, నల్ల సైదులు, యూత్ అధ్యక్షుడు సంగిశెట్టి శివాజీ తదితరులు పాల్గొన్నారు

## దాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

**నకిలీ విత్తనాల బాధిత రైతులకు పరిహారం ఇవ్వాలి**

**మోత్కూర్, మార్చి 29 ప్రభాతవార్త:**

రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం తక్షణమే దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఆదివారం మోత ్క్యార్లో పత్రికా విలేకరులతో ఆయన మాట్లాడుతూ, రైతులు తమ కష్టంతో పండించిన వరి పంట కోతలకు సిద్ధమై ఉన్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో ఆలస్యం చేస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారని, దీనివల్ల రైతులు దోపిడీకి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే సహకార సంఘాలు, ఐకేపీ కేంద్రాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన కోరారు. నకిలీ విత్తనాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, వారికి పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న కంపెనీలు, డీలర్లపై పీడీయాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండలంలోని జియా పల్లి గ్రామంలో పార్టీ రాష్ట్ర నాయకులు మన్నె సంజీవరావు పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన ఎన్టీఆర్ అనేక అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించి, పేదల జీవన విధానాన్ని మార్చారని కొనియాడారు. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి ప్రజలకు మేలు చేకూర్చారని, రెండు రూపాయల కిలో బియ్యం పథకం పింఛన్ల వంటి పథకాలను ప్రారంభించిన అరుదైన నాయకుడు ఎన్టీఆర్ అని



అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు దుందిగల్ల రామస్వామి, మన్నె రాజేశ్వర్, దుందిగల్ల రామకృష్ణ, దరావత్ శ్రీను నాయక్, ధరావత్ బీలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రం కొరకు స్థలం ఏర్పాటు

**బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త:**

మండలం పడమటి సోమవారం గ్రామ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు కొరకు స్థలాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ బద్దం అంజయ్య తెలిపారు. ఆదివారం స్థలం వద్ద పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్, పడమటి సోమవారం ఉపసర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్,



నాయకులు దేవరుప్పుల పృథ్వీరాజ్, ఆకుల సాయికుమార్, దేవరకొండ శ్రీనివాస్, మర్రి వెంకటేష్, మర్రి శ్రీకాంత్, గోరుకంటి శివ కుమార్, కుశంగల మురళి ముదిరాజ్, రామ్ ముదిరాజ్, ఉడుత మహేష్, లోకదాస్ ఉప్పలయ్య, పొట్ట ఎల్ల స్వామి, పెరబోయిన నరేష్ యాదవ్, టంటం గణేష్, దేవరుప్పల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జనంపల్లి అధ్యక్షుడిగా నక్క నరేందర్

**రామన్నపేట, మార్చి 29 ప్రభాతవార్త**

మండలంలోని జనంపల్లి బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ నూతన కమిటీ అధ్యక్షునిగా నక్క నరేందర్ ను ఎన్నుకున్నారు. ఈ నరేందర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, గత కేసిఆర్ ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎం.పీ.టీ.సీ, జడ్పి.టి.సి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు



## కాంగ్రెస్ ప్రభుత్వం సభను తప్పుదోవ పట్టిస్తుంది

**అడ్డగూడూరు, మార్చి 29 ప్రభాతవార్త**

:ప్రజల సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం సభను తప్పుదోవ పట్టిస్తోందని ఆదివారం మాజీ మార్కెట్ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చకుండా గత రెండేళ్లుగా ప్రజలను మభ్యపెడుతోందని ఆయన విమర్శించారు. అసెంబ్లీ నుండి బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులను సస్పెండ్ చేయడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు..అవినీతి, అక్రమాలు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం లేదని విమర్శిస్తూ, ప్రజల తరఫున మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై విధించిన సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మోతె, మార్చి 29 ప్రభాత వార్త.**



.మోతె మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మాజీ రాష్ట్ర వాణిజ్య సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి, మోతె మండల అధ్యక్షుడు కోడె వాసుదేవ రావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని మామిల్ల గూడెం గ్రామం నుండి మోతె మండల కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి జెండాను ఆవిష్కరించి పార్టీ ఆశయాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బయ్య నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి అండెం సైదులు, నాయకులు దోసపాటి రాములు, మహమ్మద్ జానీ, ఉప సర్పంచ్ బొర్రాజు గణేష్, చింతా రవి, అశోక్, మల్లయ్య, నాగయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు



# దళితులకు ఇచ్చిన హామీలను అమలుపరచాలి

**మిర్యాలగూడ, మార్చి 29. ప్రభాతవార్త:.**

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దళితులకు ఇచ్చిన హామీలు అన్నిటిని వెంటనే అమలు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి( ఎమ్మార్పీఎస ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకపంగు కాశయ్య అన్నారు. హామీల అమలు కొరకు తెలంగాణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో ఈనెల 30న ఇందిరా పార్కు వద్ద నిర్వహించే నిరాహార దీక్ష విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో దళితులకు అంబేద్కర్ అభయ హస్తం క్రింద 12 లక్షల రూపాయలు, ప్రభుత్వ భూమి సాగు చేసుకుంటున్న దళితులకు పట్టాలిచ్చి అమ్ముకునే హక్కు కల్పిస్తామని, దళితుల అభివృద్ధి కొరకు ఎస్సీ కార్పొరేషన్ కు తగినన్ని నిధులు మంజూరు చేస్తామన్న హామీలో భాగంగా తక్షణమే 15 వేల కోట్ల రూపాయల నిధులను కార్పొరేషన్ కు కేటాయించాలన్నారు. ప్రతి దళిత కుటుంబానికి స్వయం ఉపాధి కింద ఆర్థిక సాయం అందించాలన్నారు.



## బిసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందచేత

**మాడుగులపల్లి, మార్చి 29ప్రభాతవార్త**



ప్రమాదావశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయల పాలై, హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మండలంలోని గజలాపురం గ్రామానికి చెందిన, ఉగ్గిడి శివ కుమార్ యాదవ్ ను, ఆదివారం నాడు, ఆసుపత్రిలో పరావర్శించి, వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని, ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందచేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసి రెడ్డి పాండు రంగా రెడ్డి. వారి వెంట ఉగ్గిడి మని, వాసవి, శంకర్ యాదవ్ తదితరులున్నారు.

## ఎన్నికల హామీ అమలు చేసిన కౌన్సిలర్ అశోక్ నాయక్

**మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త**



ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ అశోక్ నాయక్ అమలు చేశారు. కాలనీ వాసులు అభినందనలు తెలిపారు. పట్టణం లోని ఇందిరమ్మ కాలనీలో గత పది సంవత్సరాల నుండి లే అవుట్ 1 లో కనీసం త్రాగడానికి నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నారు. అదేవిదంగా వివేకానంద కాలనీకి వెళ్లే మార్గం వర్షాకాలంలో బురదమయంగా మారేది. దీంతో నూతన కౌన్సిలర్ అశోక్ ఎన్నికల సందర్భంగా సమస్యల పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణల సహకారంతో ఆదివారం పైపులు వేయించారు. కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకట కృష్ణ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగునాయక్, లే అవుట్ 4 ఇంచార్జ్ పల్లె భాస్కర్, భాష నాయక్, మన్మధ రెడ్డి, కుమార్, సందీప్, సైదాచారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ 44వ సంవత్సరాల ఆవిర్భావదినోత్సవం సందర్భంగా రాష్ట్ర నాయకులు పోగల సైదులు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సైదులుగౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 1983 మార్చి 29 తేదీన నందమూరి తారక రామారావు చేతుల మీదుగా పార్టీని స్థాపించిన 9 నెలలోనే పార్టీని విజయ డంకా మోగించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రపంచ రికార్డు సాధించిన ఘనత ఎన్టీఆర్ కెదక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు జడ రాములుయాదవ్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గంధం శ్రీనివాస్, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి జానీమియా, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా లక్ష తులసి అర్చన

**శ్రీ సుదర్శన ఇష్టి యజ్ఞం.. 4 వేల మందికి అన్నదానం**

**మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో శ్రీ భాష్యకార సిద్ధాంత పీఠ వ్యవస్థాపక చార్యులు శ్రీ భూషిత శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామివారి సంకల్పంతో వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మి ౖ యాగము ఆదివారం(మూడవరోజు) ఉదయం 9:30 గంటలకు ప్రవచన వేదికపై పాడిపంటల సమృద్ధి కొరకు లక్ష్మీ ౖ నారాయణులకు లక్ష తులసిఅర్చన, ఇష్టి యాగశాలలో ప్రత్యేకంగా పూజ దోష నివారణ కొరకు సకల కార్య సిద్ధికి శ్రీ సుదర్శన ఇష్టి యజ్ఞం నిర్వహించారు. సాయంత్రం 6:30 గంటలకు గోపాలదేశిక పురస్కార సమర్పణ, అనంతరం వారి ప్రవచనం చెప్పారు. తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, మిల్లర్స్ కోశాధికారి గందె రాము, బండారు ఆగ్రో టెక్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బండారు కుశలయ్య, ప్రముఖ రైస్ మిల్లర్ రంగా శ్రీధర్, రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షులు గోళ్ళ రామ శేఖర్, చీదల్ల శ్రీనివాస్ (ఆయిల్) రేపాల పురుషోత్తం రెడ్డి గూడూరు శ్రీనివాసరావు, గుంటూరు చంద్రశేఖర్, వేజండ్ల మాధవి, చిలుకల రవికుమార్, జివిడి ప్రసాద్, కారంపూడి జానకి రాఘవచార్యులు, గుడిపాటి నాగేందర్ (గురు మోహన్), గుండా నాగరాజు, శ్రీనివాస్( ఆయిల్), ప్రసాద్ పాల్గొన్నారు

## రైతులకు న్యాయం చేయాలి

**మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త**



మిల్లర్లు ధాన్యం కొనుగోలు విషయంలో ధర నికరంగా ఉంచి, రైతులకు న్యాయం చేయాలని సిపిఎం అనుబంధ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిపిఎం, రైతు సంఘం నాయకులు రైతులతో కలిసి పలు మిల్లుల వద్ద ధాన్యానికి లభిస్తున్న ధర విషయంలో రైతులను అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లర్లు ప్రతిరోజు ఒక ధర చొప్పున ధాన్యం కొనుగోలు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 20 రోజులుగా వరి ధాన్యాన్ని మిల్లర్లు రూ 2,730 రూపాయలకు పైగా కొనుగోలు చేశారని, ప్రస్తుతం ఒకేసారిగా రూ. 100 నుండి 150 రూపాయలు వరకు ధర తగ్గించి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని రైతులు నష్టపోతున్నారని వాపోయారు. సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు కింద వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయని మిల్లులకు వరి ధాన్యం అధికంగా రావడంతో ధర తగ్గించారన్నారు. పచ్చ గింజలు, తాలు పేరుతో తాము ధాన్యం కొనుగోలు చేయమని పేచి పెడుతున్నారని, తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం క్వింటాకు 3000 రూపాయలు చొప్పున కొనుగోలు చేసిన రైతుకు గిట్టుబాటు ధర రావటం లేదన్నారు. ధాన్యం కొనుగోలు విషయంపై ప్రభుత్వం నిఘా పెంచాలని వారు కోరారు. లేని పక్షం లో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఆయన వెంట రైతు సంఘం నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి గోవింద్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు

## మిర్యాలగూడ వార్త

## ఆర్థిక సాయం అందచేత

**మాడుగులపల్లి, మార్చి 29ప్రభాతవార్త**



మండలం లోని, మర్రి గూడెం గ్రామానికి చెందిన ఆవుల మల్లయ్య భార్య ఆవుల రామలింగమ్మ అనారోగ్యంతో భాధపడుతూ మృతి చెందగా, విషయం తెలిసిన మండల కాంగ్రెస్ నాయకులు, మాడుగులపల్లి సర్పంచ్ ఆరూరి నరేష్, ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందచేశారు. వారి వెంట మండల నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెం ల నర్సింహా, మాడుగులపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న, పల్ రెడ్డి వెంకట్ రెడ్డి, కోటి రెడ్డి తదితరులున్నారు.

## నిరుపయోగంగా ప్రభుత్వ యునాని వైద్యాశాల

**మాడుగులపల్లి, మార్చి 29ప్రభాతవార్త**



పేరుకే ప్రభుత్వ యునాని వైద్యాశాల. మండలకేంద్రంలో, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ కు అనుబంధంగా, ఏర్పాటు చేసిన యునాని ప్రభుత్వ వైద్యాశాల మాడగులపల్లి నందు, కనీసం ఇద్దరు డాక్టర్లు ఒక పురుష, ఒక మహిళా డాక్టర్, ఒక నర్సు, ఒక ఫార్మసిస్ట్, ఒక తెరఫీస్ట్, ఆఫీస్ స్టాఫ్, సహాయ సిబ్బంది, ప్రతి రోజు వచ్చి, పోయే రోగులకు సేవలను అందించాల్సి ఉండాల్సి ఉండగా,,ఏ ఒక్క డాక్టరు అందుబాటులో లేకపోవడం తో, పాత బడిన ఈ కేంద్రం కేవలం బోర్డుల కు మాత్రమే పరిమిత మైందని, అధికారులు దీనిపై దృష్టిపెట్టి రోగులకు ప్రాచీన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన పార్టీ టీడీపీ

**మాడుగులపల్లి, మార్చి 29ప్రభాతవార్త**



నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగి, అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన (టీడీపీ )తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలోని తోపుచర్ల గ్రామంలోఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు జడ రాములు యాదవ్ పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ,(టీడీపీ ) తెలుగు దేశం పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలలో, తెలువారి ఆత్మ గౌరవాన్ని కాపాడటం లో కీలకమైనదని, 1982 సంవత్సరంలో ( ఎన్ టీ ఆర్ ) నందమూరి తారక రామారావు స్థాపించిన నాటి నుండి, ప్రజాస్వామ్య పరిరక్షణకు, వెనుక బడిన వర్గాల అభ్యున్నతికి, మౌలిక సదుపాయాల కల్పనకు, హైదరాబాద్ లో ఐ టీ అభివృద్ధి కి, రాష్ట్ర విభజన తర్వాత నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణం లో, టీడీపీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు మామిడి నాగయ్య మండల పార్టీ కార్యదర్శి బంటు అంజయ్య గ్రామస్తులు, పిట్టల అనిల్ వేముల కాశయ్య వల్లపు దాస్ వెంకన్న వెంకట్రెడ్డి షేక్ రహీం మక్బూల్ మక్తుమ్ తదితరులున్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే అన్ని సామాజిక వర్గాలకు రాజ్యాధికారం

హుజూర్ నగర్ టౌన్, మార్చి 29, ప్రభాత వార్త :





ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం తోనే సమాజంలోని అన్ని సామాజిక వర్గాలకు రాజ్యాధికారం లభించిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి పార్టీ నాయకు లు హుజూర్ నగర్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ ని మిర్యాలగూడ రోడ్డు, కోదాడ రోడ్డు తో పాటు లింగగిరి రోడ్డు ద్వారా టౌన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు టౌన్ హాల్, అడ్డరోడ్డు సెంటర్లో ఉన్న దివంగత ఎన్ టి ఆర్ విగ్రహాలకి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించడం తో పాటు భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టి పార్టీపై ఉన్న అభి మానాన్ని చాటుకున్నారు. పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించా రు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మండ వ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాతనే సమాజంలో పెనుమా ర్పులు లభించాయని, పటేల్, పట్వారి వ్యవస్థల రద్దు తో పాటు రెండు రూపాయల కిలో బియ్యం ఇవ్వడం మహిళలకు ఆస్తిలో సమాన వాటా హక్కు చట్టాన్ని ప్రవేశపెట్టడం అన్ని వర్గాలకు చట్టసభల్లోకి వెళ్లేందుకు అవకాశా లు కల్పించడం లాంటి విప్లవాత్మమైన మార్పులకు శ్రీకారం చుట్టిన పార్టీ తెలుగుదేశమని కొనియాడా రు. నేటితరం యువత రాజకీయా ల్లోకి రావాలని ఎన్టీఆర్ ఆశయ స్ఫూర్తి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటే శ్వర్లు గౌడ్, బెల్లంకొండ రామాచారి గౌడ్, శీతల రోషపతి, మాజీ ఎంపీపీ ఆళ్ల భాగ్యమ్మ, చిన కోటిరెడ్డి, భానోత్ వెంకట్రావు నా యక్, కీసరి నాగయ్య, కస్తాల కనకరత్నం, నందిగామ నగేష్ అజ్మీర అనిల్ నాయక్, తేజవాత్ సైదులు నాయక్, మీసాల బాలయ్య, బొగ్గవరపు వీరభద్రం,మేకల రామారావు యాదవ్, తురక గోపి, పోలగాని సురేష్ గౌడ్, గుండు వెంకటేశ్వర్లు గౌడ్ జక్కుల కిరణ్ యాదవ్ , పుట్ట పుల్లయ్య ధారగాని కాశయ్య గౌడ్, దేరంగుల సైదులు లు, బానోతు బాలాజీ నాయక్ రౌతు కొండలరావు,చల్లా వంశీ, ఎస్కె మస్తాన్, మహేష్, గుండెబోయిన వెంకన్న యాదవ్, వెంకట్ రాజు, అమరయ్య, పొందూరు సత్యనారా యణ చౌదరి, పగిడిపల్లి బాబురావు బత్తిని జానకి రాముడు గౌడ్ రాళ్ల బండి నరసింహారాజు ఉదారు వెంకయ్య, కోడి సైదులు మహిళా రేణుక గౌడ్ , పోలగాని శ్వేత, ఐల ఆదిలక్ష్మి సుజాత పాల్గొన్నారు




## జాన్ పహాడ్ ఈద్గా కు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

పాలకీడు మార్చి 29, ప్రభాతవార్త



పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో పండుగ వేళ ముస్లింలు నమాజ్ చేసుకొనే ప్రార్ధన స్థలం ఈద్గా దగ్గర, ఐదు, లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ కేలావత్ కవిత కిరణ్. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షులు నాగయ్య, షేక్ బాబు వార్డు మెంబర్లు, మస్జిద్ కమిటీ సభ్యులు షేక్ పీర్ సాబ్, షేక్ సైదులు, ముస్లిం సోదరులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నృత్యంలో ప్రతిభను చాటుకున్న నాగరాజు

గల్లీ నుంచి ఢిల్లీ వరకు గుర్తింపు

ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగం....

మరోవైపు నృత్య ప్రదర్శనలు

నాగరాజును ఘనంగా సన్మానించిన గరిడేపల్లి యూత్





**గరిడేపల్లి, మార్చి 29, ప్రభాతవార్త :** ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపిస్తూ దళిత కుటుంబంలో పుట్టి నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన గరిడేపల్లికి చెందిన కొత్తపల్లి నాగరాజు యూత్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఎంచుకున్న లక్ష్యంపై పట్టుదల తో ఏకాగ్రతతో అడుగులు వేస్తే అన్ని సాధ్యమేనని రుజువు చేసే విధంగా రెండు విభాగాలలో తమదైన శైలిలో నైపుణ్యతతో బాధ్యతలు నిర్వహిస్తూ నాగరాజు అందరికీ ఆదర్శంగా నిలిచాడు. స్వయంకృషితో, పట్టుదులతో కష్టపడి చదివి పంచాయతీ కార్యదర్శి గా ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతోపాటు కళాకారుడిగా తన ప్రతిభను చాటుకుంటూ అందరి దృష్టిని ఆకర్షించడం విశేషం. సొంతంగా డాన్స్ నేర్చుకుని పలుచోట్ల ప్రదర్శనలు ఇచ్చి అందరి మన్ననలు పొందుతున్న నాగరాజు ఇటీవల తెలంగాణ రాష్ట్రం నుంచి ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2026 నిర్వహించిన పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొనే అవకాశం దక్కింది. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తెలంగాణ రాష్ట్రం నుంచి డాన్స్, సింగింగ్, యాక్టింగ్ విభాగాల్లో ఉత్తమ ప్రదర్శనను ప్రదర్శించి తన ప్రతిభను చాటుకుని బహుమతులు పొందాడు. గరిడేపల్లి లోని దళితవాడలో పేద కుటుంబంలో పుట్టి అతి సాధారణమైన జీవితాన్ని గడుపుతూ నేడు తన కళా ప్రదర్శనతో ఢిల్లీలో అందరిని ఆకట్టుకుని తెలంగాణ రాష్ట్రానికే గాక తాను పుట్టి పెరిగిన గరిడేపల్లి గ్రామానికి పేరు తేవడంతో స్థానిక యువత నాగరాజును ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి గా ప్రభుత్వ ఉద్యోగిగా తన విధులను సక్రమంగా నిర్వహిస్తూ మరోవైపు కళాకారునిగా ప్రదర్శనలు ఇచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంటున్న నాగరాజు మరిన్ని ప్రదర్శనలు ఇచ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గరిడేపల్లి యూత్ సభ్యులు,గ్రామస్తులు కోరుతున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ, రక్తపోటు శిబిరం

నేరేడుచర్ల మార్చి 29 ప్రభాతవార్త




నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పాత నేరేడుచర్ల రామాలయం వద్ద ఆదివారం నిర్వహించిన ఉచిత మధుమేహ, రక్త పోటు నిర్ధారణ శిబిరాన్ని డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు ,మున్సిపల్ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డిలు ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరేడుచర్ల లయన్స్ క్లబ్ నిరంతరము సమాజ సేవలో భాగంగా ఉచిత డయాబెటిక్ పరీక్షలను నిర్వహిస్తుందని , క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు,సుమారు 75 మందికి ఉచిత డయాబెటిస్ రక్త పోటు పరీక్షలునిర్వహించారు, ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి, క్లబ్ కార్యదర్శి ఎస్ కే యూసుఫ్ క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు క్లబ్ సభ్యులు మూలగుండ్ల వెంకటరెడ్డి చిలక రాజు శ్రీను బాలు,మున్సిపల్ కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్ పోరెడ్డి బుచ్చిరెడ్డి ఎడవెల్లి నర్సిరెడ్డి పోరెడ్డి అమృతారెడ్డి పోరెడ్డి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మన్ కీ బాత్‌ను వీక్షించిన బిజేపీ శ్రేణులు

నేరేడుచర్ల,మార్చి 29 ప్రభాతవార్త

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 132వ మన్ కీ బాత్ ను ఆదివారం బిజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక్ ఎస్ కే ఎస్ పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎల్ ఈడీ స్క్రీన్ ద్వారా నియోజకవర్గం లోని బిజేపీ ముఖ్య నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా శ్రీలతా మాట్లాడుతూ ప్రధాని సందేశాలను బిజేపీ నాయకులు శ్రద్ధగా ఆలకించారని అన్నారు. దేశ అభ్యున్నతి కోసం ఆయన సూచించిన మార్గదర్శకాలు అందరికీ ఉత్తేజాన్ని నింపాయని తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలోనే భారత దేశానికి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం

ఏపీఎం అజయ్ కుమార్



**గరిడేపల్లి, మార్చి 29, ప్రభాతవార్త :** వయోజనుల్లో అక్షరాస్యత పెంపొం దించడం ద్వారా సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఏపీఎం అజయ్ కుమార్ అన్నారు. మండలంలో నిర్వహించిన ఉల్లాస్ కార్య క్రమంలో భాగంగా నిరక్షరాస్య వయోజన మహిళలకు ఆదివారం నిర్వహించిన పరీక్షలను ఆయన పరిశీలించారు. సర్ఫ్, వయోజన విద్య విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ పరీక్షల్లో మండలంలోని తొమ్మిది గ్రామాల నుంచి మొత్తం 1004 మంది మహిళలు పాల్గొని పరీక్ష రాశారని ఆయన తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం ఎంతో విశేషమని పేర్కొన్నారు. సక్రమంగా పరీక్షలు నిర్వహించేందుకు కృషి చేసిన సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో సిఆర్పీలు రామకృష్ణ, అశోక్ కుమార్, రాములు, ఉమా, వెంకటేశ్వర్లు సీసీలు సైదులు, సుజాత, విఓఏలు స్రవంతి, సరిత, పద్మ, శ్రీవాణి, సుజాత, అనుజాత, అంజమ్మ, సంధ్య, కమల, రాజేశ్వరి, నాగేంద్ర, రవీందర్ రెడ్డి, శైలజ, విజయలక్ష్మి, మంజుల, ఇందిరమ్మ, రామ, రేణుక, లలిత, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ బడ్జెట్ సమావేశం

నేరేడుచర్ల మార్చి 29 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ 202627 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్ సమావేశాన్ని ఈనెల 30న నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చెన్న బోయిననాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు విడుదల

**జాజిరెడ్డిగూడెం, మార్చి 29 (ప్రభాత వార్త):**
జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరు కావడంతో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు మరియు మండల నాయకులతో కలిసి గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సహకారంతో ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్, ధర్మకర్తలు శ్రీధర్ రెడ్డి, సోమయ్య, ఉప సర్పంచ్ కమటం స్వర్ణలత రాజు, వార్డు సభ్యులు యాదగిరి, దీపిక సురేష్, విజయ వెంకటేశ్వర్లు, ఖాజా, వేణు, సైదులు, స్వాతి నరేష్, సుజాత, వీరన్నతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుంభం సత్తయ్య, ఆకారపు శ్రీనివాస్, కోటమర్తి నర్సయ్య, బన్నీ, సందీప్, మధు, అనిల్, పిచ్చయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు,



యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ పనులు గ్రామ అభివృద్ధికి ఒక ముఖ్యమైన ముందడుగు కాగా, రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని గ్రామస్తులు తెలిపారు

## కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 29**



తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టీ ర్ కే స్ ) ఎల్లారెడ్డిగూడెం గ్రామ శాఖ సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద నిర్వహించారు. ఈ సమావేశానికి నల్లగొండ జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి నిమ్మనగోటి వెంకన్న, నార్కట్పల్లి మండల శాఖ అధ్యక్షులు మిడిదొడ్డి రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు నాయకత్వంలో 33 జిల్లాల్లో సంఘం బలోపేతంగా పనిచేస్తూ కుమ్మరుల హక్కుల కోసం పోరాడుతోందని తెలిపారు. అన్ని స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని మరింత శక్తివంతం చేస్తున్నామని పేర్కొన్నారు. కుమ్మరులు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించగలమని ఆయన పిలుపునిచ్చారు. తదుపరి ఎల్లారెడ్డిగూడెం గ్రామశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొడ్డుపల్లి సత్తయ్య, ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి నరేష్, బొడ్డుపల్లి శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి హుస్సేన్, కోశాధికారిగా బొడ్డుపల్లి స్వామి ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా రాచకొండ చంద్రశేఖర్, బొడ్డుపల్లి కృష్ణ, సహాయ కార్యదర్శులుగా బొడ్డుపల్లి రాములు, బొడ్డుపల్లి వెంకన్న, బొడ్డుపల్లి శ్రీనివాస్, సలహాదారులుగా బొడ్డుపల్లి రామలింగయ్య, బొడ్డుపల్లి లింగయ్యలను ఎంపిక చేశారు. సమావేశంలో గ్రామ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## దొంగ ఓట్ల గుర్తింపు, తొలగింపు పై తక్షణ చర్యలకు బీఎస్పీ డిమాండ్

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 29**





భువనగిరి పార్లమెంట్ పరిధిలో డబుల్ ఓట్లు, దొంగ ఓట్ల వ్యవహారం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని బహుజన్ సమాజ్ పార్టీ పేర్కొంది. పలు నియోజకవర్గాల్లో ఒకే వ్యక్తి రెండు చోట్ల ఓటు నమోదు చేసుకోవడం, వేరే ప్రాంతంలో నివసిస్తూ ఇక్కడ కూడా ఓటు వేయడం వంటి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించింది. ఈ విషయంపై స్పందించిన బీఎస్పీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి కత్తుల కాన్షీరామ్, ఇవి ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. వెంటనే అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాను పునఃసమీక్షించి డబుల్ ఓట్లు, దొంగ ఓట్లను తొలగించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తే భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. "ప్రజాస్వామ్యాన్ని కాపాడేది నిజాయితీ ఓటే"

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**అడ్డగూడూరు, మార్చి 29 (ప్రభాత వార్త):**
జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. బొడ్డుగూడెం గ్రామానికి చెందిన సూదిరెడ్డి రామ్ రెడ్డి సుమారు 15 రోజుల క్రితం జీవితంపై విరక్తి చెంది క్రిమిసంహారక మందు సేవించినట్లు తెలిసింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా మృతుడి భార్య కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన టిపిసిసి నేత దైద రవీందర్

**కట్టంగూర్, మార్చి 29, ప్రభాతవార్త,**



మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామానికి చెందిన గోదాల శంకర్ రెడ్డి నందినిల కుమార్తె కుమారుడి ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ వేడుకకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ హాజరై చిన్నారులను ఆశ్వీరదించారు. ఆశీర్వదించిన వారిలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాద లింగస్వామి గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యానాల రాంరెడ్డి, మల్లేష్ యాదవ్, మల్లేష్ మాజీ సర్పంచ్, రేఖల శ్రీను, చెరుకు లింగస్వామి, కృష్ణయ్య, హేమంత్, మాద అభి, అర్జున్, కుటుంబ సభ్యులు గోదల పరమేశ్వరి, అలుగుబెల్లి సుగుణమ్మ, కటికం అంజిరెడ్డి, మణెమ్మ, గోదల రాంరెడ్డి, ప్రశాంతి, కటికం శంకర్ రెడ్డి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో వైభవంగా సీతారామచంద్ర స్వామి రథోత్సవం

**నల్లగొండ, మార్చి 29, ప్రభాతవార్త**



:నల్లగొండ పట్టణంలోని రామగిరి శ్రీ సీతారా మచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా ఆదివారం రాత్రి రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ దేవాలయంలో సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. రథోత్సవం దేవాలయం నుంచి రామగిరి మీదుగా పట్టణంలోని పలు పురవీధులకుండా కొనసాగింది. ఆదివారం రథోత్సవాన్ని తిలకించడానికి పట్టణ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక వార్డు కార్పొరేటర్ యామ కవితా దయాకర్, గుమ్మల జానకి మోహన్ రెడ్డి, అబ్బగోని కవిత రమేష్ గౌడ్ ,రేగట్టే లింగస్వామి అండాలు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## తాగునీటి సమస్యకు చెక్

**నూతనకల్.. మార్చి 29 ప్రభాతవార్త...**



మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ ఆదివారం కీలక చర్యలు చేపట్టారు. గ్రామంలో పలుచోట్ల పాడైపోయిన బోర్ మోటార్లను బోరింగులను మరమ్మతు చేయించి, మళ్లీ వినియోగంలోకి తీసుకువచ్చారు. ఇటీవల కాలంలో వేసవి తీవ్రత పెరగడంతో తాగునీటి కొరత ఎక్కువైంది. దీనిపై స్పందించిన సర్పంచ్, గ్రామంలోని సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించి, పనికిరాని బోరు మోటర్లు, బోరింగులను గుర్తించారు. వెంటనే సిబ్బందితో మరమ్మతు చేపట్టించారు. ఈ చర్యలతో గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగుపడడంతో స్థానికులు సర్పంచ్ తీసుకున్న చర్యలను అభినందిస్తూ, సమస్యను త్వరగా పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు.

## ఆపదలో ఉన్న స్నేహితునికి ఆపన్నహస్తం

**సూర్యాపేట, మార్చి 29, ప్రభాతవార్త:**



చివ్వేంల మండల పరిధిలోని గుంజలూరు గ్రామానికి చెందిన సుంకరి నాగభూషణం అనే వ్యక్తి కి తన చిన్న నాటి (1990 సంవత్సరం పూర్వ విద్యార్థులు) స్నేహితులు,చేయూతనందించారు. గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడికి వైద్య ఖర్చుల నిమిత్తం 44 వేలు రూపాయలు అందించి ఉదారతను చాటుకున్నారు. గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు చేతుల మీదుగా నగదును అందించారు. ఆపదలో ఉన్న మిత్రుడిని ఆదుకున్న స్నేహితులను అభినందించి, ముున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. బత్తిని శ్రీనివాస్, తోగరు పిచ్చయ్య, గంగుల వేంకటనర్సు, కీసర శేఖర్బాబు, కొనకంచి శ్రీనివాస్, మోలుగురీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**భువనగిరి రూరల్ మార్చి 29 ప్రభాతవార్త:**



జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం భువనగిరి పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జర్నలిస్ట్ శానూరు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో హెల్త్ కార్డు లు సెల్లు బాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు 20 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జర్నలిస్టులు వెంకన్న, మత్యాస్, శ్రీను, సత్యం, వలి పాల్గొన్నారు.

# నరకప్రాయంగా మారిన ప్రధాన రహదారి

**ప్రయాణికులకు నిత్య నరకయాతన**
**సంవత్సరాలుగా పూర్తి కాని రోడ్డు పనులు**
**దుమ్ముతో కళ్లెదురుగా ప్రమాదాలు**
**హామీలకే పరిమితమైన అధికార యంత్రాంగం**

**మోత్కూర్ మార్చి 29 ప్రభాతవార్త;**



మోత్కూర్ మున్సిపాలిటీ నుంచి జిల్లా కేంద్రం భువనగిరిని కలిపే ప్రధాన రహదారి మోత్కూర్ నుంచి రాజన్నగూడెం వరకు ప్రస్తుతం నరకప్రాయంగా మారింది. ఒకప్పుడు సాఫీగా సాగిన ప్రయాణం, నేడు వాహనదారుల సహనాన్ని పరీక్షి స్తోంది. ఏళ్ల తరబడి కొనసాగుతున్న రహదారి పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియక, అధికారుల నిరక్ష్యాన్లికి సామాన్యులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ మార్గంలో ప్రయాణించడం అంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. పాలకుల హామీలు కోటలు దాటుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రహదారి పరిస్థితి మాత్రం అగాధంలోనే ఉంది. ఈ రహదారిపై అడుగుపెట్టగానే భారీ గుంతలు, తేలిన దుమ్ము ప్రయాణికులను పలకరిస్తున్నాయి. ఎండాకాలం కావడంతో వాహనాలు వెళ్తున్నప్పుడు లేస్తున్న దుమ్ము వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ దుమ్ము కారణంగా ప్రయాణికులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతుండగా, ద్విచక్ర వాహనదారులు క్రిందపడి గాయాల పాలవుతున్నారు. ఇప్పటికే ఈ మార్గంలో జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నప్పటికీ, అధికారుల్లో గానీ, కాంట్రాక్టర్లలో గానీ ఎలాంటి చలనం కనిపించకపోవడం గమనార్హం. ముఖ్యంగా ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు ఇచ్చే హామీలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. పనులు ప్రారంభమైన మొదట్లో హడావుడి చేసిన యంత్రాంగం, అనంతరం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. కాంట్రాక్టర్ల మార్పు, నిధుల కొరత, సాంకేతిక కారణాల పేరుతో పనులను పూర్తిగా నిలిపివేశారు. స్థానిక ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు ఎన్నిసార్లు ఆందోళనలు చేపట్టినా, ధర్నాలు నిర్వహించినా తాత్కాలికంగా మొక్కుబడి పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం కొన్నిచోట్ల మట్టి పనులు, ప్యాచ్ వర్కులు చేపట్టినా, వాహనాల రాకపోకలతో గుంతలు మళ్లీ ఏర్పడి పరిస్థితి తిరిగి మొదటికి వచ్చింది. వందలాది గ్రామాల ప్రజలు, విద్యార్థులు, అత్యవసర వైద్య సేవల కోసం భువనగిరికి వెళ్లే రోగులకు ఈ రహదారే ప్రాణాధారం. అయితే, గుంతలతో నిండిన ఈ రహదారిపై అంబులెన్స్‌లు సైతం వేగంగా వెళ్లలేకపోవడంతో సమయానికి ఆసుపత్రులకు చేరలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ఈ మార్గం ప్రమాదాలకు నిలయంగా మారింది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం ఇంకెన్నాళ్లు? సామాన్యుడి ప్రాణాలకు విలువ ఎప్పుడు? అనే ప్రశ్నలు ప్రతి ఒక్కరి నోట వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయకపోతే, ప్రజలే స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతున్నారని హెచ్చరిస్తున్నారు.

# మోత్కూర్‌ను అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించాలి

**ప్రాంతీయ అభివృద్ధి, ప్రజల సౌకర్యాల కోసం డిమాండ్ ఉధృతం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లాలో మోత్కూర్ కేంద్రంగా కొత్త అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ జిల్లాలో రోజురోజుకూ బలపడుతోంది. ప్రాంతీయ సమతుల్య అభివృద్ధి, ప్రజలకు సులభ పరిపాలన అందించాలంటే మోత్కూర్‌ను ప్రత్యేక నియోజకవర్గంగా ప్రకటించాల్సిందేనని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. మోత్కూర్, గుండాల, ఆత్మకూరు (ఎం), అడ్డగుడూర్ మండలాలతో పాటు సమీపంలోని మూటకొండూరు లేదా వేములకొండ మండలాలను కలిపి కొత్త నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు వినిపిస్తున్నాయి. గతంలో తాలూకా కేంద్రంగా, పంచాయతీ సమితిగా కొనసాగిన మోత్కూర్ ప్రస్తుతం మున్సిపాలిటీగా అభివృద్ధి చెందడం, పరిపాలనా కేంద్రంగా ఎదగడానికి అనుకూలంగా మారింది. ఇక్కడ ఇప్పటికే పలు ప్రభుత్వ శాఖల డివిజన్ కార్యాలయాలు, అగ్నిమాపక కేంద్రం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్లు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కస్తూర్బా బాలికల పాఠశాలలు వంటి కీలక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. భౌగోళికంగా మోత్కూర్ కీలక స్థానంలో ఉంది. సూర్యాపేటకు 60 కి.మీ, నల్గొండకు 55 కి.మీ, యాదాద్రి భువనగిరికి 40 కి.మీ దూరంలో ఉండడం వల్ల మధ్య ప్రాంతంగా అభివృద్ధి చెందే అవకాశముంది. మోత్కూర్ ఆర్టీసీ బస్టాండ్ నుండి నల్గొండ, సూర్యాపేట, ఆలేరు, భువనగిరి, హైదరాబాద్, జనగామ, ఖమ్మం తదితర ప్రాంతాలకు విస్తృత బస్సు సౌకర్యాలు ఉండటం కూడా ప్రధాన బలంగా నిలుస్తోంది. అదనంగా, సమీపంలోనే భద్రాచలం హైవే ఉండటం రవాణాను మరింత సులభతరం చేస్తోంది. ముఖ్యంగా ఆత్మకూరు, గుండాల, అడ్డగుడూర్ మండలాలు మోత్కూర్‌కు 10 కి.మీ పరిధిలో ఉండడం వల్ల పరిపాలన మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఐదు మండలాలతో కలిసి మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కొనసాగుతుండటం ప్రాంతీయ అనుబంధాన్ని బలపరుస్తోంది. మోత్కూర్‌ను అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటిస్తే అంతర్గత గ్రామాల అభివృద్ధి వేగవంతం కావడంతో పాటు ప్రజలకు అవసరమైన సేవలు దగ్గర్లోనే లభిస్తాయి. అదేవిధంగా రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తే ప్రస్తుతం 40 కి.మీ దూరంలో ఉన్న భువనగిరికి వెళ్లాల్సిన అవసరం తగ్గి ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతుంది. కొత్త నియోజకవర్గం ఏర్పాటుతో ఏరియా ఆసుపత్రి, పోస్ట్‌మార్టం కేంద్రం, పోలీసు సర్కిల్ కార్యాలయం, సివిల్ జడ్జ్ కోర్టు వంటి కీలక సదుపాయాలు ఏర్పడే అవకాశముండటంతో ప్రజల్లో ఆశాభావం వ్యక్తమవుతోంది. మొత్తం మీద మోత్కూర్‌ను అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని జిల్లా వ్యాప్తంగా డిమాండ్ ఊపందుకుంది

## కులగణనలో బీసీలను లెక్కించాలి

**మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త :**

బర్రెలకు, పులులకు, మిగతా జంతువులకు లెక్కలు ఉంటాయి కానీ బీసీలకు ఉండవా అని బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ ప్రశ్నించారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేట్ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా బీసీ సంఘాలు చేసిన పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఈసారి జరిగే జాతీయ జనగణలో సమగ్ర కులగణన చేపడుతామని నిర్ణయించడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు దఫాలుగా జరుపుతున్న జనగణనలో మొదటి దపా జరిగే కుటుంబాల లెక్కింపులో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలను లెక్కిస్తు, బీసీ కుటుంబాలను మాత్రం ఎందుకు లెక్కించడం లేదని శ్యామ్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ కుటుంబాలను లెక్కిస్తేనే భవిష్యత్తులో బీసీ సమగ్ర కులగణన డేటా సంపూర్ణంగా మొదటిసారిగా అధికారికంగా అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. ఏప్రిల్ నెల నుంచి ప్రారంభమయ్యే కుటుంబాల లెక్కింపు కోసం జరిగే 33 కాలంలో తోపాటు 34వ కాలంగా ఓబీసీ కుటుంబాలను కూడా చేర్చాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీసీ యువజన పట్టణ అధ్యక్షులు దోనేటి శేఖర్ బీసీ యువజన నాయకులు మందుల విజయ్ కుమార్ కురుమ, ఆదే యాదగిరి కురుమ నల్ల రమేష్, నల్ల సాయి, గణం శివ కుందే మహేష్ బర్ల సురేష్ కుందే సందీప్ కుందే శివకుమార్ నరేష్మహేష్ అశోక్ కృష్ణ శ్రీకాంత్, సాయి సంతోష్, నర్రి నరేష్ గణం సతీష్ గనం సాయి తదితరులు పాల్గొన్నారు.






## మత్తు తో జీవితం చిత్తు

**మోతె, మార్చి 29 ప్రభాతవార్త.**




..మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు చిత్తవుతాయని సామాజిక కార్యకర్త, తెలుగు పండితుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు .ఆదివారం మండలం లోని మామిల్లగూడెం గ్రామంలో నిర్వహించే వారసంత లో బ్రాహ్మణ వేషధారణలో ఆయన చేసిన ఉగాది పంచాంగ పఠనం గ్రామస్థులను ఆకట్టుకుంది. శ్రీ స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరానికి సంబంధించిన ఫలితాలను వివరిస్తూ, ఏ రాశి వారైనా మత్తు పదార్థాలకు బానిసలైతే అవమానాలు పెరిగి, ఆదాయం తగ్గి, వ్యయాలు అధికమవుతాయని తెలిపారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటే సమాజంలో గౌరవం, మర్యాదలు పెరుగుతాయని సూచించారు. అలాగే రోడ్డు భద్రత నియమాలు పాటించకపోతే ప్రమాదాలు జరిగి కుటుంబాలకు తీవ్ర నష్టం కలుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటనారాయణ, నరేష్, జయకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

**.మద్దిరాల మార్చి 29ప్రభాత వార్త**



: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఆదివారం నాడు డి.ఎస్.పి ప్రసన్న కుమార్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించారు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి వేగవంతమైన పోలీస్ సేవలను అందించాలని కేసులు పెండింగ్ ఉండకుండా సరితెగతిన పరిశీలించి ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. . సామాజిక అంశాల పట్ల ప్రజలలో చైతన్యం కల్పించడానికి పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చేరువ కావాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో స్థానిక ప్రజలతో మాట్లాడి సామాజిక అంశాలు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, సైబర్ మోసాల నివారణ, డ్రగ్స్ గంజాయి నిర్మూలన, సామాజిక భద్రత పౌరుల బాధ్యత అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో నియమ నిబంధన పట్ల అవగాహన కలిగి ఉండాలని వాహనాలపై పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం ప్రయాణికులను రవాణా చేయడం వల్ల వాహనం అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదమని పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే అవగాహన లోపంతో వేగంగా వాహనాలను నడిపి ప్రమాదాలకు గురవుతూ ఇతరులను ప్రమాదాలకు గురి చేస్తారని తెలిపారు. పెద్ద వాహనదారులు ప్రయాణ సమయంలో జంక్షన్లు, ప్రమాదాల స్థలాలు, గ్రామీణ రోడ్ల వద్ద అప్రమత్తంగా వాహనాలు నడపాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చునని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత హెల్మెట్ వినియోగం అవగాహన ర్యాలీని నిర్వహించామని తెలిపారు. ప్రతి పౌరుడు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాల పట్ల, సురక్షి త ప్రయాణం పట్ల, రహదారుల వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రతి ప్రయాణం సురక్షి త గమ్యం చేరడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రజలకు రోడ్డు నియమాల పట్ల జాగ్రత్తల పట్ల విస్తృతంగా అవగాహన కల్పిస్తుందని ప్రజలు వాహనదారులు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ వీరన్న, ఏ ఎస్ ఐ సాలయ్య, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్‌తో తెలుగుజాతికి గుర్తింపు

**టిడిపి అధ్యక్షుడు కీసరి నాగయ్య**



**గరిడేపల్లి, మార్చి 29, ప్రభాతవార్త :** ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన ఘనత స్వర్గీయ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుకి దక్కుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో నూతన అధ్యాయాన్ని లిఖించి తెలుగు జాతికి వన్నెతెచ్చిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాల పూర్తి చేస్తుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన అనంతరమే సమాజంలో సమాజంలో అన్నగారిన బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా సామాజికంగా తగిన గుర్తింపు వచ్చిందన్నారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశమేనన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నారా చంద్రబాబునాయుడు తెలుగు జాతిని ప్రథమ స్థానంలో నిలిపే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు అని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మైనారిటీ సెల్ నాయకులు షేక్ మస్తాన్, పాతకోటి లింగారెడ్డి, పశ్య సీతారామరెడ్డి, మిడసన మెట్ల వీరయ్య, శ్రీను, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి షెడ్డు నిర్మాణానికి విరాళం

**మఠంపల్లి. మార్చి 29 ప్రభాతవార్త.**

నల్గొండ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో మార్చురీ వద్ద మృతదేహాలను పోస్టుమార్టం అయిపోయిన తర్వాత తీసుకు వెళ్ళటానికి వచ్చే బంధుమిత్రులకు అవసరమయ్యే 30శ్రీ20 ్శ్ర షెడ్డు మరియు పార్థివ దేహాలను భద్ర పరచుటకు ఉపయోగపడు ఫ్రీజర్ బాక్స్ ల గది (1్ల20 ఫీట్) నిర్మాణానికి అవసర మయ్యే 60సిమెంట్ కట్టలు విరాళంగా అందజేసినట్లు ఉష యర్ర పాటి మెమోరియల్ ట్రస్టు చైర్మన్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు యర్రపాటి పుల్లయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ హఠాన్మరణాలతో పాటు రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి మృతదేహాలు శీతల పేటికలో భద్రపరిచి అవయవ దానాలకు కూడా ఉపయోగించేలా ఇక్కడ నిర్మిస్తున్న ప్రత్యేక షెడ్డుకు అవసరమైన సహకారాన్ని ట్రస్ట్ ద్వారా అందిస్తామని ఆయన చెప్పారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కడిమి, నాగార్జున సిమెంట్స్ సీఎంవో డాక్టర్ జె.శ్రీహరి రావు సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రస్ట్ చైర్మన్ తెలిపారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. మార్చి 29 ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మగౌరవం నుంచి అభివృద్ధి దిశగా తెలుగు జాతి ప్రయాణం

**తెలుగుదేశం పార్టీని 1982లో స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ దే**
**పటేల్‌పట్వారి వ్యవస్థ నిర్మూలనతో పరిపాలనను ప్రజలకు చేరువ చేయడం**
**రూ.2లకే బియ్యం, మహిళలకు ఆస్తి హక్కులు, డ్వాక్రా సంఘాల ద్వారా సంక్షేమం**
**ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో ఐటీ విప్లవం,**
**హైదరాబాద్ గ్లోబల్ సిటీగా అభివృద్ధి**
**సాగునీటి ప్రాజెక్టులు, ఆరోగ్యం, మౌలిక వసతులు, కార్యకర్తల సంక్షేమ పథకాలు**
**నేడు టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం**




నేడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం. తెలుగు ప్రజల రాజకీయ చరిత్రలో ఒక మహత్తర మలుపు తీసుకొచ్చిన ఈ రోజు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 1982 మార్చి 29న నందమూరి తారక రామారావు హైదరాబాదులో పార్టీని స్థాపించి సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. చైతన్య రథంపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతా తిరిగి ప్రజల్లో చైతన్యం నింపి, తెలుగువారి ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే 1983లో అధికారంలోకి రావడం ఒక చారిత్రక ఘట్టంగా నిలిచింది. వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొని విజయం సాధించడం ప్రజా స్వామ్యంలో ఒక గొప్ప మార్పుకు నాంది పలికింది.

ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అనేక సంస్కరణలను అమలు చేశారు. పటేల్, పట్వారి వ్యవస్థను నిర్మూలించి మాండలిక వ్యవస్థను ప్రవేశపెట్టి పరిపాలనను గ్రామ స్థాయికి తీసుకువెళ్లారు. ఈ వ్యవస్థ ద్వారా బడుగు బలహీన వర్గాలకు పారదర్శకమైన పాలన అందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు, మహిళలకు రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయానికి పునాది వేశారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన కల్పించడం ద్వారా మహిళా సాధికారతకు దోహద పడ్డారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ద్వారా పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారు.

విద్యా రంగంలో టిడిపి ప్రభుత్వం విశేష కృషి చేసింది. ఏకీకృత విద్యా విధానం అమలు చేసి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేసింది. 11 డీఎస్సీల ద్వారా సుమారు 70 వేల మంది ఉపాధ్యాయులను నియమించడం ద్వారా విద్యాభివృద్ధికి పునాది వేసింది. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి పాఠశాల భవనాలు, పశువైద్యశాలలు, సిమెంట్ రోడ్లు, మురికి కాలువలు, వాటర్ ట్యాంకులు నిర్మించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందించారు.

నీటిపారుదల రంగంలో కూడా విశేష కృషి చేశారు. ఎస్ఎల్బీసీ, జూరాల, దేవదుల, మాధవరెడ్డి ప్రాజెక్టు, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయల్ సాగర్ వంటి అనేక ప్రాజెక్టుల ద్వారా సుమారు 18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించారు. రైతుల అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడింది.

తర్వాత నారా చంద్రబాబు నాయుడు హయాంలో రాష్ట్రం ఆధునిక అభివృద్ధి దిశగా అడుగులు వేసింది. హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక మలుపు తిరిగింది. హైటెక్ సిటీ, సైబరాబాద్ నిర్మాణం ద్వారా ఐటీ రంగానికి పెద్దపీట వేసి లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్, గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియం వంటి ప్రాజెక్టులతో హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దారు.

ఆరోగ్య రంగంలో నిమ్స్, నిలోఫర్, ఉస్మానియా ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేశారు. గాంధీ ఆసుపత్రిను 1200 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశారు. కరోనా సమయంలో లక్షలాది మంది ప్రాణాలను గాంధీ ఆసుపత్రి కాపాడిందని ప్రజలు గుర్తిస్తు న్నారు.

సామాజిక సేవలో భాగంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా గత 25 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కార్యకర్తలకు అండగా నిలుస్తూ ప్రతి క్రియాశీలక కార్యకర్తకు రూ. 2 లక్షల ప్రమాద బీమా కల్పించారు. ఇప్పటివరకు 4,844 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ. 96 కోట్ల 88 లక్షల బీమా పరిహారం అందించారు.

ఇంతటి ఘన చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీకి ఒకప్పుడు విశేష ప్రజాదరణ ఉండగా, ప్రస్తుతం తెలంగాణలో మారిన రాజకీయ సమీకరణాల కారణంగా ఆదరణ తగ్గిన పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మదిలో చెరగని ముద్రగా నిలిచాయి. తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు అది తెలుగు జాతి ఆత్మ గౌరవానికి ప్రతీకగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

**చిట్యాల రూరల్ పభాతవార్త.**

## అభాగ్యులకు, పేదలకు న్యాయ సేవలు అందించిన సాముల రామిరెడ్డి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్**

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 29, ప్రభాత వార్త** న్యాయ వ్యవస్థ ద్వారా పేదలకు, అభాగ్యులకు న్యాయ సేవలు అందించడం లో న్యాయవాది సాముల రాంరెడ్డి సేవలు గొప్పవని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడుగా ఎన్నికైన సాముల రామిరెడ్డి ని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం నాయ కులు ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా న్యాయవాదిగా, బార్ అసోసియేషన్ అధ్య క్షుడిగా రామిరెడ్డి అంచెలంచెలుగా ఎదిగిన విధానం నేటి యువతకు ఆదర్శప్రాయమన్నారు గ్రామీణ ప్రాంతంలో పుట్టి మారుమూల కోర్టులో ప్రాక్టీస్ చేసి హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికవ్వడం ఈ ప్రాంత ప్రజలకు గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో రామి రెడ్డి మరిన్ని ఉన్నత పదవులను అధి రోహించాలని ఆకాంక్షించారు. అనంతరం సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి జీవిత చరిత్ర పుస్తకాన్ని హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడు సాముల రామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లా డుతూ దోపిడి కి



వ్యతిరేకంగా ఎర్ర జెండాకు జీవం పోసిన గొప్పనేత సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. సిపిఐ సిద్ధాంతాలకు ప్రతిరూపమే సురవరం అని కమ్యూనిస్టుగా ఆయన జీవితం ఎప్పుడు ప్రజా సమ స్యల పరిష్కారం కోసం అంకి తం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటే శ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ నాయకులు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, చెన్నగాని సైదులు, జడ శ్రీనివాస్, నంద్యాల రామ్ రెడ్డి, కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ, నట్టే సత్యనారాయణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, ఆర్ శ్రీనివాస్, కెవి సత్య నారాయణ, చక్రాల వెంకటేశ్వర్లు, యల్లావుల శివ తదితరులు పాల్గొ న్నారు.

## నేడు కాటారం పీహెచ్ సీలో బాలికలకు ఉచిత హెచ్ పీవి వ్యాక్సినేషన్

**కాటారం, మార్చి 29, ప్రభాతవార్త** కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు సోమవారం ఉదయం 11 గంటలకు బాలికల కోసం హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం కానుందని పీహెచ్సీ వైద్య అధికారిని డాక్టర్ మోనిక తెలిపారు. స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మోనిక ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడుతుందని, మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే నివారించేందుకు ఈ టీకా ఎంతో కీలకం అని అన్నారు. 15 ఏళ్లలోపు బాలికలు మాత్రమే వెంట ఆధార్ కార్డు మరియు మొబైల్ నెంబర్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని మండలంలోని అర్హులైన బాలికలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మోనిక కోరారు.

# చిన్నపాటి సమాచారానికే నెలల తరబడి నిరీక్షణ

రాష్ట్ర కమిషన్ ను ఆశ్రయిస్తున్న బాధితులు
గాడి తప్పుతున్న సహ చట్టం లక్ష్యం
దాటవేత ధోరణిలో కొన్ని కీలక శాఖలు
చిన్నపాటి సమాచారానికే నెలల నిరీక్ష
రెవెన్యూ, మైనింగ్ శాఖల్లో పెండింగ్

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త**

:జిల్లాలో సమాచారం హక్కు చట్టం (ఆర్టీఐ) అమలు తీవ్రంగా మందగించినట్లు స్పష్టమవుతోంది. ప్రజలకు పారదర్శకంగా సమాచారం అందించాలనే లక్ష్యంతో అమల్లోకి వచ్చిన ఈ చట్టం, ప్రస్తుత పరిస్థితుల్లో నిర్వీర్యమవుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్నపాటి వివరాల కోసం కూడా దరఖాస్తుదారులు నెలల తరబడి నిరీక్షించాల్సి రావడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. చట్టం ప్రకారం 30 రోజుల్లోపు సమాచారం అందించాల్సి ఉన్నప్పటికీ, జిల్లాలో అనేక శాఖలు ఈ నిబంధనలను పాటించడం లేదు. ముఖ్యంగా రెవెన్యూ, మైనింగ్ శాఖల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. భూ రికార్డులు, పహాణీలు, మ్యూటేషన్ వివరాలు, గనుల లీజులు, అనుమతులకు సంబంధించిన ఆర్టీఐ దరఖాస్తులు పెద్ద సంఖ్యలో పెండింగ్‌లో పేరుకుపోయాయి. దరఖాస్తుదారులు కార్యాలయాలకు పలుమార్లు తిరిగినా సరైన సమాధానం రాకపోవడం, అసంపూర్ణ సమాచారం అందించడం, రికార్డులు లేవు అంటూ తప్పించుకోవడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. కొన్నిసార్లు దరఖాస్తులను ఇతర శాఖలకు మళ్లిస్తూ కాలయాపన చేయడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోంది. ప్రాథమిక స్థాయిలో సమాచారం అందకపోవడంతో బాధితులు ఫస్ట్ అప్పీల్‌కు వెళ్లి, తరువాత రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయిస్తున్నారు. అయితే అక్కడ కూడా కేసులు భారీగా పెండింగ్‌లో ఉండటంతో విచారణలు నెలల తరబడి సాగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో సంవత్సరాల పాటు కూడా తీర్పులు ఆలస్యమవుతున్నాయి. ఫలితంగా సమయానికి సమాచారం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెవెన్యూ శాఖలో భూ వివాదాలు, ధరణి రికార్డులు, మ్యూటేషన్ ప్రక్రియలకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా ఉండగా, మైనింగ్ శాఖలో గనుల కేటాయింపులు, లీజులు, రాయల్టీలు, అక్రమ తవ్వకాలపై సమాచారం కోరుతూ వచ్చిన అర్జీలు పేరుకుపోతున్నాయి. ఈ శాఖల్లో పారదర్శకత లోపం కారణంగా అవినీతి ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. కొన్ని కీలక శాఖలు కావాలనే దాటవేత ధోరణిని అవలంబిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం ఇవ్వకుండా ఆలస్యం చేయడం ద్వారా దరఖాస్తుదారులను విసిగించి వెనక్కి తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, పర్యవేక్షణ లోపం కారణంగా నిర్లక్ష్యం పెరుగుతోంది. నిపుణులు సూచిస్తున్న పరిష్కారాల్లో ప్రతి శాఖలో ప్రత్యేక ఆర్టీఐ సెల్స్ ఏర్పాటు, పెండింగ్ అర్జీల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్‌లు, సమాచారం ఇవ్వని అధికారులపై కఠిన చర్యలు, రాష్ట్ర సమాచార కమిషన్‌లో ఖాళీల భర్తీ వంటి చర్యలు ఉన్నాయి. అలాగే డిజిటల్ రికార్డుల ద్వారా సమాచారం అందుబాటులో ఉంచితే ఆర్టీఐ దరఖాస్తుల భారాన్ని తగ్గించవచ్చని అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొత్తంగా, సమాచారం హక్కు చట్టం సమర్థవంతంగా అమలుకాకపోతే ప్రజాస్వామ్యంలో పారదర్శకత దెబ్బతి యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక కీలకమైన శాఖలు సమాచార హక్కు చట్టం కింద వారి కావాల్సిన సమాచారాన్ని లిఖితపూర్వకంగా దరఖాస్తులు చేసిన నేటికీ సంబంధిత శాఖల అధికారులు చెప్పులు అరిగెల తిప్పుకుంటున్నారే తప్ప వారికి సమాచారం మాత్రం ఇవ్వడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి . ప్రధానంగా రెవిన్యూ డివిజన్ కేంద్రాల్లో వివిధ సమస్యల సమాచారం కావాలని కోరుతూ లిఖితపూర్వకంగా సమాచారం హక్కు చట్టం కింద దరఖాస్తులు చేసి ఏడాది గడిచిపోతున్న కోరిన సమాచార నివ్వకుండా దాటవేసే ధోరణి అవలంబిస్తున్నారే తప్ప సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదే పరిస్థితి యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని కీలకమైన శాఖల అధికారులు లబ్ధిదారులు కోరిన సమాచారం ఇవ్వకుండా దాటవేసే ధోరణి అవలంబిస్తున్నారన్న ఆరోపణ లేకపోలేదు

# బదిలీ ఆపేందుకు లక్షల పైరవి

ఒకే పోస్ట్ కోసం ఇద్దరు డి ఈ వోల పట్టు
గుట్టలో హాట్ టాపిక్ గా డీఈవో బదిలీ వ్యవహారం
ప్రస్తుతమున్న డీఈవో కోసం అర్చకుల పైరవీ
బదిలీపై వెళ్లకపోవడం పై పలు అనుమానాలు

**యాదగిరిగుట్ట మార్చి 29 (ప్రభాతవార్త )**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం లోని డీఈఓ బదిలీ ప్రస్తుతం యాదగి రిగుట్ట గుట్టలో హాట్ టాపిక్ అవుతుంది. యాదగిరిగుట్ట కొండపైన కొండ కింద ఎక్కడ చూసినా ఈ వ్యవహారం పైనే చర్చించుకోవడం జరుగు తుంది. ప్రస్తుతం యాదగిరి గుట్ట దేవస్థానంకు ఇద్దరు డిఈవోలు ఉన్న,పాలన వ్యవహారం మాత్రం ఒకరే చూస్తుండడం గమనార్హం. ఇంకొకరు డి ఈ ఓ గా ప్రమోషన్ వచ్చిన, ఏ ఈ ఓ గానే కొనసాగుతున్నారు. అయితే వేములవాడ లో డిఈఓ పోస్టు ఖాళీ ఉండటంతో యాదగిరిగుట్ట నుండి ప్రస్తుతం ఉన్న డీఈవో బదిలీ అవుతున్నారని చర్చ మొద లైంది. ఇక ఇక్కడి నుండి మొదలైంది పైరవీల తతంగం. ప్రస్తుతం ఉన్న డిఈఓ ఇక్కడి నుండి బదిలీ అయితే కొంతమంది పురోహితులు, అధికారులు, అర్చకుల, వ్యవహారం ముందుకు సాగ దని తెలిసింది. దీంతో బదిలీ ఆపడానికి చాలావరకు ప్రయత్నాలు సాగుతు న్నా యని విశ్వసనీయ సమా చారం. బదిలీ ఆపడానికి లక్షల రూపాయలు సైతం చేతులు మారుతున్నాయని కొంతమంది దేవస్థానం వర్గాలే చెబుతున్నాయి. ఇది ఇలా ఉండగా వేముల వాడలో ఆలయాన్ని పునరు ద్ధరించే కార్యక్రమాలు కొనసాగుతుం డడంతో అక్కడికి వెళ్లడానికి ససేమిరా అంటున్నట్టు దేవస్థానంలోని మరో వర్గం చెబుతున్న సమాచారం. కొత్త అధికారి వస్తే కొంతమంది అధికారులు కొంతమంది అర్చకుల రహస్యాలు బయటికి వస్తాయని దేవస్థానం కొన్ని వర్గాల సమాచారం. అందు వలననే డీఈఓ ను బదిలీపై వెళ్లకుండా ఆపుతున్నారని తెలిసింది. అయితే డిఇఓ బదిలీ వ్యవహారాన్ని ఆపేందుకు అర్చకులు సైతం పైరవీలు చేస్తుండడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో అర్చకులు ఎందుకు కలగజేసుకుం టున్నారని స్థానికులు ప్రశ్నిస్తు న్నారు. ప్రస్తుతం అందరి చూపు ఒకటే.. బదిలీ ఆదేశాలు నిజంగా వస్తాయా? లేక పైరవీల ఒత్తిడిలో మళ్ళీ ఆగిపోతాయా? అనేది మరో వారంలో తీసి చూడాల్సిందే....

# తాటిపాముల ముద్దుబిడ్డకు అంతర్జాతీయ డాక్టరేట్



**తిరుమలగిరి మార్చి 29. ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన బందెల భిక్షపతి ప్రస్తుతం డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. సామాజిక సేవా రంగంలో ఆయన చేస్తున్న విశేష కృషిని గుర్తిస్తూ అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన ఖిదేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీఖి వారు ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రకటించారు. హైదరాబాద్ అబిడ్స్ లోని సూర్యలోక్ కాంప్లెక్స్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు మరియు మాజీ మంత్రి సిని నటుడు బాబూమోహన్ చే భిక్షపతి కి ఈ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. సొంత గ్రామం తాటిపాములలో పుట్టి పెరిగి, ప్రభుత్వ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకుని, నేడు ఉన్నత ప్రభుత్వ అధికారిగా ఎదగడమే కాకుండా.. సామాజిక సేవా దృక్పథంతో అంతర్జాతీయ స్థాయిలో డాక్టరేట్ అందుకోవడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భిక్షపతి సాధించిన ఈ విజయం గ్రామంలోని యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు

# సీసీ రోడ్ల నిర్మాణానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు విడుదల

**జాజిరెడ్డిగూడెం, మార్చి 29 (ప్రభాత వార్త):**



జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ద్వారా సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరు కావడంతో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు దరూరి యోగానంద చార్యులు మరియు మండల నాయకులతో కలిసి గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సహకారంతో ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్, ధర్మకర్తలు శ్రీధర్ రెడ్డి, సోమయ్య, ఉప సర్పంచ్ కమటం స్వర్ణలత రాజు, వార్డు సభ్యులు యాదగిరి, దీపిక సురేష్, విజయ వెంకటేశ్వర్లు, ఖాజా, వేణు, సైదులు, స్వాతి నరేష్, సుజాత, వీరన్నతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుంభం సత్తయ్య, ఆకారపు శ్రీనివాస్, కోటమర్తి నర్సయ్య, బన్నీ, సందీప్, మధు, అనిల్, పిచ్చయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ పనులు గ్రామ అభివృద్ధికి ఒక ముఖ్యమైన ముందడుగు కాగా, రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని గ్రామస్తులు తెలిపారు

# జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 3890 కేసుల పరిష్కారం

**సూర్యాపేట, మార్చి 28, ప్రభాతవార్త:**



జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కేసులను వేగవంతంగా పరిష్కరించడంలో పోలీస్ శాఖ, న్యాయ విభాగం ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో విశేష ఫలితాలు సాధించబడినవి. ప్రజలకు త్వరిత గతిన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ లోక్ అదాలత్ నిర్వహించబడిందిని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 3890 కేసులు పరిష్కరించబడినవి. ఇందులో ఎం.వి యాక్ట్, డిడి కేసులు 1845, ఈ పెట్టి కేసులు 1463, ఐపిసి కేసులు 498, ఎస్ ఎస్ఎల్, కేసులు84, పరిష్కరించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలు ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న కేసులను పరస్పర అవగాహనతో, చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారా ప్రజల సమయం మరియు ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు. అదేవిధంగా, ప్రజలు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందగలరని, భవిష్యత్తులో నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాలు కూడా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు సంబంధిత శాఖల ప్రతినిధులు, సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో కేసుల పరిష్కారం సాధ్యమైందని జిల్లా ఎస్పీ గ అభినందించారు